http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 26 అక్టోబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



### అభివృద్ధి కావాలా?
## ఆటవిక పాలనా?

- ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తిస్తాం
- ఓటరు జాబితా నుంచి పేరును తొలగిస్తాం
- వారి స్వదేశానికి పంపిస్తాం”
- ఆర్జేడీ పాలనలో హత్యలు, దోపిడీలు తదితర అనేక నేరాలు యథేచ్ఛగా జరిగాయి



## 12,000 ప్రత్యేక రైళ్లు ఎక్కడ

- కిక్కిరిసిపోతున్న బిహార్ రైళ్లపై కేంద్రాన్ని నిలదీసిన రాహుల్
- కొన్ని రైళ్లు సామార్థ్యానికి మించి 200 శాతం కెపాసిటీతో నడుస్తున్నాయి
- కేంద్రంలోనూ, బిహార్‌లోనూ అధికారంలో ఉన్న ‘డబుల్ ఇంజన్’ ప్రభుత్వం పనితీరు ఇదేనా
- ప్రయాణం అత్యంత అమానవీయంగా మారింది.

# జాయింట్ కలెక్టర్ పదవి రద్దు!

- తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం..
- ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లకు విధులు ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ
- అడవి భూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి వస్తాయి.
- అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర సర్కార్ ఆదేశాలు జారీ

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో జాయింట్ కలెక్టర్ పదవిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ల పోస్టును మారుస్తూ నిర్ణయం తీసుకుంది. జాయింట్ కలెక్టర్లను ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లకు విధులు ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. అడవి భూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి వస్తాయి. 1967 ఫారెస్ట్ యాక్ట్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పర్యవేక్షణలో వీరు విధులు నిర్వహించనున్నారు. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లు.. అటవీ భూముల హక్కులు, అటవీ ప్రాంతాల నిర్ధారణ చేపడతారు. వీరిని 1927 చట్టం ప్రకారం విధులు - మిగతా3లో



### మోసాన్ని మోసంతోనే
## జయించాలి

- కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వాస్తవం కాలేదు
- పేదల ఆశలు దెబ్బతిన్నాయి
- కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కష్టాలు తగ్గాయి
- ఉచిత మంచినీళ్లు, బస్తీ దవాఖానాలు, రూ.5 భోజనం, పింఛన్లు, రంజాన్ తోఫాతో పాటు అనేక పథకాలు అమలు చేశారు

హైదరాబాద్

రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని చెప్పారు. మోసాన్ని మోసంతోనే జయించాలని కేటీఆర్ - మిగతా3లో

## బీఎంసీ ఎన్నికలపై బీజేపీ కసరత్తు

- 150 సీట్లలో పోటీ యోచన
- బీఎంసీ ఎన్నికల్లో ఠాక్రే సోదరులు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే పొత్తు పెట్టుకుంటారనే బలమైన అంచనాలు
- మహాయుతి కూటమిలో భాగంగా 140 నుంచి 150 సీట్లలో పోటీ చేయాలని కమలనాథుల ఆలోచన
- బీజేపీ భాగస్వామ్య పార్టీ అయిన ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 70 నుంచి 80 సీట్లలో పోటీ చేసే అవకాశాలు



### అమరవీరులకు చేతులెత్తి నమస్కరిస్తూ,
## క్షమాపణ కోరుతున్నా

- జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ
- గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు
- అమరవీరుల కుటుంబాలకు తలా రూ. కోటి ఇవ్వాలని డిమాండ్



హైదరాబాద్

అమరవీరులకు, అమరవీరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్య మకారులకు చేతులెత్తి నమస్క రిస్తూ క్షమాపణ కోరుతున్నా నంటూ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు ఉదయం గన్ పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి కవిత జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత - మిగతా3లో



## ఆ పదం పాక్‌కు ఎప్పటికీ వింతే

- ఐరాసలో దుయ్యబట్టిన భారత్
- జమ్మూకశ్మీర్ భారత్‌లో విడదీయరాని భాగంగా ఉందని, ఎప్పటికీ ఉంటుంది
- ఆ ప్రాంత ప్రజలు భారత ప్రజాస్వామ్యానికి అనుగుణంగా వారి ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటున్నారు
- ఇది పాక్‌కు ఎప్పటికీ మింగుడుపడని విషయం

### ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష..
## తెలంగాణలో ఎస్ఐఆర్



- ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణపై సీఈఓ సమీక్ష
- తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి
- ప్రత్యేక విస్తృత సవరణలో భాగంగా చేపట్టాల్సిన అన్ని కార్యక్రమాలు నిర్ణీత గడువులో పూర్తిచేయాలి
- తదుపరి సమీక్షా సమావేశం నవంబర్ 1, 2025న వీడియో కాన్ఫరెన్స్ రూపంలో నిర్వహించబడనుంది

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సన్నాహాలను ముఖ్య ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారులుతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈఓ సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక విస్తృత సవరణలో భాగంగా చేపట్టాల్సిన అన్ని కార్యక్రమాలు నిర్ణీత గడువులో పూర్తిచేయాలని, ముఖ్యంగా టేబుల్ టాప్ వ్యాయామం వంటి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గం, పోలింగ్ స్టేషన్ వారీగా పురోగతిని సమీక్షిస్తూ, ఖచ్చితమైన, లోపరహిత ఓటర్ల జాబితా తయారీపై దృష్టి పెట్టాలని ఆయన - మిగతా3లో



## అవినీతిలో మహారాష్ట్ర టాప్

- నేషనల్ క్రైం రికార్డు బ్యూరో వెల్లడి
- 28 శాతం అవినీతితో అగ్రస్థానం
- గతేడాది దేశవ్యాప్తంగా 2,875 అవినీతి కేసుల
- మహారాష్ట్రలో అత్యధికంగా 795 కేసులు

## అంబేద్కర్ విగ్రహం దగ్గర తేల్చుకుందాం

- హరీశ్‌కు అడ్లూరి సవాల్
- కేబినెట్‌ను దండుపాళ్యం బ్యాచ్ అనడంపై మంత్రి అడ్లూరి ఫైర్
- హరీశ్ రావుకు బహిరంగ చర్చకు సవాల్ విసిరిన మంత్రి
- పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమన్న అడ్లూరి



### ఎంట్రీ, ఎగ్జిట్‌లో ఫొటోలు..
## అమెరికా మరో కొత్త రూల్

గ్రీన్‌కార్డుదారులతో పాటు వలసదారులందరికీ ఈ కొత్త నిబంధన ఏ మార్గంలో అయినా దేశాన్ని వీడే, దేశంలోకి అడుగుపెట్టే వారి ఫొటోలు, డేటా సేకరణను యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్

# 12,000 ప్రత్యేక రైళ్లు ఎక్కడ

**న్యూఢిల్లీ:** పండుగల సీజన్‌లో రైళ్ల ఏర్పాట్లపై కేంద్రాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఘాటుగా విమర్శించారు. ముఖ్యంగా ఛత్ పండుగ కోసం బిహార్‌కు వెళ్లే వలస కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన ప్రస్తావించారు. కొన్ని రైళ్లు సామర్థ్యానికి మించి 200 శాతం కెపాసిటీతో నడుస్తున్నాయని, కేంద్రంలోనూ, బిహార్‌లోనూ అధికారంలో ఉన్న 'డబుల్ ఇంజన్' ప్రభుత్వం పనితీరు ఇదేనా అని నిలదీశారు. పండుగ సీజన్‌లో 12,000 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నామని ఇచ్చిన వాగ్దానం ఏమైందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన వీడియోను కూడా పోస్ట్ చేశారు.

'బిహార్‌కు వెళ్లే రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. టిక్కెట్లు దొరకడం అసాధ్యంగా మారింది. ప్రయాణం అత్యంత అమానవీయంగా మారింది. పండుగ సీజన్‌లో అమానవీయంగా ప్రయాణికులను తీసుకు వెళ్తున్నారు. చాలా రైళ్లు 200 శాతం సామర్థ్యంతో నడుపుతున్నారు. జనం డోర్లు పట్టుకుని వేలాడుతున్నారు, చివరకు రూఫ్‌టాప్‌పై కూడా ప్రయాణిస్తున్నారు. ఎన్డీయే వంచన రాజకీయాలు, ఉద్దేశాలకు ఇది సజీవ నిదర్శనం" అని రాహుల్ ఆ ట్వీట్‌లో విమర్శించారు. కేంద్రంలో, బిహార్‌లో అధికారంలో ఉన్న డబుల్ ఇంజన్ గవర్నమెంట్ పనితీరుపై విమర్శలు గుప్పించారు. 'మీరు చెప్పిన 12,000 ప్రత్యేక రైళు ఎక్కడ? ప్రతి ఏడాది పరిస్థితులు ఎందుకు విషమిస్తున్నాయి? రాష్ట్రంలో (బిహార్) ఉద్యోగాలు, గౌరవప్రదమైన జీవనం ఉండే వాళ్లు ఉపాధి కోసం వేల కిలోమీటర్లు ఎందుకు వెళ్తారు? ఇది ప్రయాణికుల నిస్సహాయతకు మాత్రమే కాదు.. ఎన్డీయే వంచన రాజకీయాలకు ప్రత్యక్ష నిదర్శనం' అని రాహుల్ తప్పుపట్టారు.





### 12,011 ప్రత్యేక రైళ్లు

పండుగల సీజన్ రద్దీని దృష్టిలో పెట్టుకుని అక్టోబర్ 1వ తేదీ నుంచి నవంబర్ 30 వరకూ 12,011 ప్రత్యేక రైళ్ల ట్రిప్‌లు నడపనున్నట్టు రైల్వే మంత్రిత్వ శాఖ గత బుధవారంనాడు ప్రకటించింది. ప్రతి రోజూ సుమారు 196 ప్రత్యేక రైళ్లు దేశవ్యాప్తంగా నడుస్తాయని తెలిపింది. అధికారుల సమాచారం ప్రకారం, అక్టోబర్ 18న గరిష్టంగా 280 రైళ్లను నడపగా, అక్టోబర్ 8న కనిష్టంగా 166 రైళ్లు నడిపారు.

# బీఎంసీ ఎన్నికలపై బీజేపీ కసరత్తు

**ముంబై:** త్వరలో జరగనున్న ప్రతిష్ఠాత్మక బ్రిహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై బీజేపీ కసరత్తు ప్రారంభించింది. మహాయుతి కూటమిలో భాగంగా 140 నుంచి 150 సీట్లలో పోటీ చేయాలని కమలనాథుల ఆలోచనగా ఉంది. బీజేపీ భాగస్వామ్య పార్టీ అయిన ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 70 నుంచి 80 సీట్లలో పోటీ చేసే అవకాశాలున్నాయి. శివసేన (యూబీటీ), కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్)తో కూడిన 'మహా వికాస్ అఘాడి'లో అంతర్గత విభేదాలున్నాయని, దీనిని అవకాశంగా మలుచుకుని ఎంవీఏకు సంప్రదాయంగా పట్టున్న ప్రాంతాల్లో పాగా వేయాలని బీజేపీ ఆలోచనగా ఉంది. ఇందుకు అనుగుణంగా బూత్ మేనేజిమెంట్, ఓటర్లను నేరుగా కలుసుకోవడం, స్థానిక సమస్యలపై ముంబై బీజేపీ యూనిట్ దృష్టి సారించింది. కూటమి భాగస్వామ్య నేతలు ఐకమత్యంగా ఉండాలని, ఎలాంటి ప్రకటనలు చేయకుండా సంయమనం పాటించాలని, అంతర్గత విభేదాలకు



తావీయరాదని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మహాయుతి కూటమి నేతలకు విజ్ఞప్తి చేశారు. బీఎంసీ ఎన్నికలు ఇటు మహాయుతి కూటమితో పాటు ఉద్ధవ్ థాక్రే సారథ్యంలోని మహా వికాస్ అఘాడికి కూడా కీలకమే. ముంబై మున్సిపల్ పవర్ డైనమిక్స్ ప్రభావం 2029లో జరిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపైన కూడా ఉంటుందని పరిశీలకుల అభిప్రాయంగా ఉంది. బీఎంసీ ఎన్నికల్లో థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే పొత్తు పెట్టుకుంటారనే బలమైన అంచనాలు ఉన్నాయి. ఇదే సమయంలో బీజేపీ సైతం ఒంటరిగా పోటీకి వెళ్లాలని అనుకోవడం లేదు. హిందుత్వ ఓట్లు, ప్రభుత్వ అనుకూల ఓట్లు చీలకుండా మహాయుతి భాగస్వామ్య పార్టీలతోనే కలిసి వెళ్లాలని భావిస్తోంది. వేర్వేరుగా పోటీ చేస్తే ఎంవీఏకు, ముఖ్యంగా మరాఠీల ప్రభావం ఎక్కువగా కనిపించే రాజ్ థాకరే ఎంఎన్ఎస్‌కు లబ్ది చేకూరే అవకాశం ఉందని బీజేపీ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. మరాఠీల ఓట్లు, మైనారిటీ కమ్యూనిటీ ఓట్లను థాక్రే కూటమి ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని, బీజేపీ ప్రధాన ఓటు బ్యాంకుగా అగ్రవర్ణాల వాణిజ్య వర్గాలు, నార్త్ ఇండియన్లు, గుజరాతీలు ఉన్నారని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐక్యత, సమన్వయంతో బీఎంసీ ఎన్నికల్లో మహాయుతి సత్తా చాటాలని బీజేపీ వ్యూహరచనగా ఉంది.

# అవినీతిలో మహారాష్ట్ర టాప్

దేశంలోని వివిధ రాష్ట్రాలతో పోలిస్తే అవినీతిలో మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉందనే విషయం వెలుగులోకి వచ్చింది. దేశ వ్యాప్తంగా గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 2,875 అవినీతి కేసులు నమోదు కాగా ఒక్క మహారాష్ట్రలోనే ఏకంగా 795 కేసులు నమోదయ్యాయి. అదేవిధంగా ఈ ఏడాది అక్టోబరు రెండో తేదీ వరకు 530 అవినీతి కేసులు నమోదయ్యాయి. ఈ ఘటనల్లో 785 ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. దీన్ని బట్టి మహారాష్ట్రలో 28 శాతం అవినీతి కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. ఈ వివరాలు నేషనల్ క్రైం రికార్డు బ్యూరో (ఎన్సీఆర్‌బీ) విడుదల చేసిన జాబితా ద్వారా వెల్లడయ్యాయి.




### టీఎంసీ డీసీ అవినీతి కేసు సంచలనం

థానే మున్సిపల్ కార్పొరేషన్ (టీఎంసీ) డిప్యూటీ కమిషనర్ శంకర్ పాటోలేను ఇటీవల అవినీతి కేసులో అరెస్టు చేశారు. ఈ ఘటన థానే, ముంబై సహా రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ఎన్సీఆర్‌బీ విడుదల చేసిన అవినీతిపరుల జాబితా మరింత సంచలనం రేపింది. దీంతో విధినిర్వహణలో ఉన్న అధికారులు, మాజీ, రిటైర్డ్ ఐపీఎస్ అధికారులు మహారాష్ట్రపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.

### తరువాత స్థానాల్లో రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్

సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ముడుపులు చెల్లించనిదే సామాన్యుల పనులు జరగవనేది జగమెరిగిన సత్యం. దీంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాల గోడలపై అంచం తీసుకోవడం నేరం- ఇవ్వడం కూడా నేరమే అవుతుందని పెద్దపెద్ద అక్షరాలతో రాసిన దృశ్యాలు కనిపిస్తాయి. ఈ విషయం అందరికి తెలిసినా పనుల కోసం లంచం చెల్లించడం పరిపాటిగా మారింది. మరికొందరు అడిగినంత ఆమ్యామ్యా ఇవ్వలేక, అవినీతిని ప్రోత్సహించలేక అవినీతి నిరోదక శాఖ (ఏసీబీ) అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. వారు పథకం ప్రకారం కాపు కాస్తారు. ఆ తరువాత లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కేసులు నమోదు చేస్తారు. ఆ తరువాత వారిని అదుపులోకి తీసుకుని కోర్టులో ప్రవేశపెడతారు. ఇలా దేశవ్యాప్తంగా నమోదైన కేసుల వివరాలను ఏసీబీ అధికారులు ఎన్సీఆర్‌బీకి నివేదిస్తారు. రాష్ట్రాల వారీగా అవినీతి కేసుల సంఖ్యను విడివిడిగా తెలియజేస్తారు. ఇందులో భాగంగా ఇటీవల ఎన్సీఆర్‌బీ విడుదల చేసిన అవినీతి, లంచం కేసులకు సంబంధించి దేశంలోని వివిధ రాష్ట్రాలతో పోలిస్తే మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉంది. ఈ నివేదిక ప్రకారం ఈ ఏడాది మహారాష్ట్రలో 795 కేసులు నమోదుకాగా ఆ తరువాత స్థానంలో రాజస్థాన్ (284), మూడో స్థానంలో కర్ణాటక (245), నాలుగో స్థానంలో గుజరాత్ (183) ఉన్నాయి. అయితే మహారాష్ట్రలోని వివిధ నగరాలు, జిల్లాల వారీగా పరిశీలిస్తే ముంబై, థానే సహా నాసిక్, పుణే, ఛత్రపతి సంభాజీనగర్ అవినీతిలో టాప్‌లో ఉన్నాయి.

### అక్కడ ఒక్క అవినీతి కేసు లేదు!

ఈశాన్య భారతంలో ఉన్న ఎనిమిది రాష్ట్రాలలో అస్సాం, సిక్కిం మినహా అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, త్రిపుర, నాగాలాండ్‌లలో ఒక్క అవినీతి కేసు నమోదు కాలేదు. కాగా అస్సాంలో 91, సిక్కింలో కేవలం ఒక్కటే అవినీతి కేసు నమోదైనట్లు ఎన్సీఆర్‌బీ నివేదిక వెల్లడించింది.

# ఎంట్రీ, ఎగ్జిట్‌లో ఫొటోలు.. అమెరికా మరో కొత్త రూల్

వలసల నియంత్రణ దిశగా ట్రంప్ యంత్రాంగం మరో నిర్ణయం తీసుకుంది. అమెరికాయేతర పౌరులు దేశం వీడే లేక దేశంలోకి అడుగుపెట్టే సమయంలో అధికారులు వారి ఫొటోలు తీయనున్నారు. గ్రీన్‌కార్డుదారులతో పాటు వలసదారులందరికీ ఈ కొత్త నిబంధన వర్తించనుంది.

ఫెడరల్ రిజిస్టర్‌లో తాజాగా ఈ నిబంధనలను ప్రచురించారు. వాటి ఆధారంగా ఏ మార్గంలో అయినా దేశాన్ని వీడే, దేశంలోకి అడుగుపెట్టే వారి ఫొటోలు, డేటా సేకరణను యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ పెంచనుంది. ఫేక్ ట్రావెల్ పేపర్లను గుర్తించేందుకు, జాతీయ భద్రతను బలోపేతం చేసేందుకు డిసెంబర్ 26 నుంచి ఈ నిబంధనలను అమలు చేయనుంది. వివిధ మార్గాల్లో ఇమ్మిగ్రేషన్ చట్టాల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించేవారిని, వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలోనే ఉంటున్నవారిని గుర్తించేందుకు వీలవుతుందని ట్రంప్ యంత్రాంగం భావిస్తోంది. ఇక, 2021లోనే ఈ కొత్త నియంత్రణలు ప్రతిపాదించగా.. ఇప్పుడు పూర్తిస్థాయిలో సాంకేతికత ఉపయోగించి అక్రమవలసదారులకు చెక్ పెట్టనున్నారు. కాగా.. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అంటూ జాతీయవాదాన్ని బలంగా వినిపిస్తోన్న ట్రంప్ హెచ్-1బీ వీసాలకు సంబంధించి నిబంధనలు విధించారు. వాటి వార్షిక రుసుమును ఒకేసారి లక్ష డాలర్లకు పెంచేసి సంచలనం సృష్టించారు. అనంతరం పలు సవరణలు చేశారు. ఈ వీసా వ్యవస్థను సరిదిద్దడానికి, అమెరికన్లకు ప్రాధాన్యం ఇవ్వడానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష డాలర్ల ఫీజు నిర్ణయం తీసుకున్నారని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లివిట్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

## అభివృద్ధి కావాలా? ఆటవిక పాలనా?



బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఖగడియా జిల్లాలో అధికార, ప్రతిపక్ష నేతలు నేడు పోటాపోటీ ప్రచార సభలు నిర్వహించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ'ను వ్యతిరేకించిందంటూ 'ఇండియా' కూటమిపై కేంద్రమంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి, వారి స్వదేశానికి తరలిస్తామన్నారు. బిహార్‌లో జంగల్‌రాజ్ (ఆటవిక పాలన) తిరిగి వస్తుందా? లేదా రాష్ట్రం అభివృద్ధి మార్గంలో కొనసాగుతుందా? అనేది ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు.

### పార్టీలకు వలస కార్మికుల గుబులు

"చొరబాటుదారులను కాపాడేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్ని యాత్రలైనా నిర్వహించనివ్వండి. ఏం చేసినా.. వారిని ఆయన రక్షించలేరు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తిస్తాం. ఓటరు జాబితా నుంచి పేరును తొలగిస్తాం. వారి స్వదేశానికి పంపిస్తాం" అని అమిత్ షా స్పష్టం చేశారు. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కేవలం తన కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నీతీశ్‌కుమార్ మాత్రం రాష్ట్ర సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆర్జేడీ పాలనలో హత్యలు, దోపిడీలు తదితర అనేక నేరాలు యథేచ్ఛగా జరిగాయని, కానీ.. ఎన్డీయే హయాంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని చెప్పారు. జంగల్‌రాజ్ తిరిగి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకోవడం లేదన్నారు. కేవలం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, బిహార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు 20 రోజుల్లోపు చట్టం తీసుకొస్తామన్నారు. 20 నెలల్లో నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఖగడియాలోని గోగ్రీలో నిర్వహించిన ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. బిహార్‌ను నంబర్ వన్‌గా మార్చేందుకు.. పెట్టుబడులు తీసుకురావడం, విద్యను ప్రోత్సహించడం, వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం అవసరమని పేర్కొన్నారు.

### ఆ పదం పాక్‌కు ఎప్పటికీ వింతే

ప్రజాస్వామ్యం అనే పదం పాకిస్థాన్‌కు ఎప్పటికీ వింతేనని భారత్ దుయ్యబట్టింది. ఆ దేశం చట్టవిరుద్ధంగా ఆక్రమించిన ప్రాంతాల్లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలపై ఆందోళన వ్యక్తంచేసింది. వీటిని వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది.



ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడారు. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఆ దేశ సైన్యం ఆక్రమణ, అణచివేత, వనరులను చట్టవిరుద్ధంగా వినియోగించడం వంటి వాటిపై అక్కడి ప్రజలు తిరుగుబాటు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘనలను అంతం చేయాలని డిమాండ్ చేశారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో విడదీయరాని భాగంగా ఉందని, ఎప్పటికీ ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు. ఆ ప్రాంత ప్రజలు భారత ప్రజాస్వామ్యానికి అనుగుణంగా వారి ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఇది పాక్‌కు ఎప్పటికీ మింగుడుపడని విషయమని ఎద్దేవా చేశారు. ఇక, భారత్ వసుదైవ కుటుంబకం అని అన్నారు. ప్రపంచం మొత్తాన్ని ఒకే కుటుంబంగా చూడటం, అందరికీ న్యాయం, గౌరవం కోసం తన గొంతుకను వినిపిస్తోందన్నారు. ఈ సందర్భంగా రెండో ప్రపంచయుద్ధం తర్వాత అంతర్జాతీయ శాంతి, భద్రతకు ఆశాకిరణంగా యూఎన్ స్థాపించిన విషయాన్ని గుర్తుచేశారు. వలస రాజ్యాల నిర్మూలనకు సంస్థ ఎంతో కృషి చేసిందన్నారు.

### 'మహిళ వేషంలో బిన్ లాడెన్'

### మాజీ సీఐఏ అధికారి వెల్లడి

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ ఉ?గ్రవాది ఒసామా బిన్ లాడెన్‌కు సంబంధించిన ఒక వార్త ఇప్పుడు సంచలంగా మారింది. 2001, సెప్టెంబర్ 11 ఉగ్ర దాడులతో అమెరికాకు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిగా మారిన అల్ ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్.. మహిళ వేషంలో టోరా బోరా కొండల నుండి తప్పించుకున్నాడని కేంద్ర నిఘా సంస్థ(సీఐఏ) మాజీ అధికారి జాన్ కిరియాకౌ తాజాగా వెల్లడించారు. 2001లో టోరా బోరా కొండలలో అమెరికా దళాలు ఒసామా బిన్ లాడెన్‌ను పట్టుకునేందుకు ప్రయత్నించినప్పుడు, అతడు మహిళా వేషం ధరించి అక్కడి నుంచి తప్పించుకున్నాడని తెలిపారు. జాన్ కిరియాకౌ ఏఎన్ఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అమెరికా సైన్యంలో రహస్యంగా చొరబడిన అల్ ఖైదా కార్యకర్త సహాయంతో ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్.. మహిళ వేషం వేసుకుని, టోరా బోరా నుంచి తప్పించుకున్నాడని తెలిపారు. సీఐఏలో 15 ఏళ్లు పనిచేసి, పాకిస్తాన్‌లో ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలకు నాయకత్వం వహించిన కిరియాకౌ, అమెరికాలో సైనిక శ్రేణుల్లో అల్ ఖైదా కార్యకర్తల చొరబాట్లను తెలియజేశారు. 9/11 దాడుల అనంతరం అమెరికా సంయమనంగా వ్యవహరించింది, ఆఫ్ఘనిస్తాన్‌లో బాంబు దాడులను చేపట్టేందుకు నెల్లాళ్లు వేచివుందన్నారు. ఈ తరుణంలోనే అల్ ఖైదా చొరబాటుదారునిగా తేలిన అనువాదకుడు ఉగ్రవాది బిన్ లాడెన్ తప్పించుకునేందుకు అవకాశం కల్పించాడని తెలిపారు. లాడెన్ తప్పించుకున్న ఘటన దరిమిలా యూఎస్ ఉగ్రవాద నిరోధక దృష్టి పాకిస్తాన్ వైపు మళ్లిందని జాన్ కిరియాకౌ తెలిపారు. ఈ నేపథ్యంలో అప్పటి పాకిస్తాన్ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్‌తో చర్చలు జరిగాయని, అతను అమెరికా నుంచి ఆర్థిక, సైనిక సహాయానికి బదులుగా దేశంలోకి యూఎస్ కార్యకలాపాలను అనుమతించాడని పేర్కొన్నారు. అదే సమయంలో సీఐఏ పాకిస్తాన్ గ్రూప్ లష్కరే తోయిబా, అల్-ఖైదా మధ్య గల సంబంధాలను గుర్తించిందన్నాను. ఇది అమెరికా నిఘా వ్యవహారాల్లో మైలురాయిగా నిలిచిందన్నారు. భారత్-పాక్‌ల గురించి మాట్లాడిన జాన్ కిరియాకౌ 2002లో భారతదేశం- పాకిస్తాన్ మధ్య యుద్ధం వస్తుందని అమెరికా నిఘా సంస్థలు భయపడ్డాయని, పార్లమెంట్ దాడి, ఆపరేషన్ పరాక్రమ్ సమయంలో పెరిగిన ఉద్రిక్తతలే దీనికి కారణమన్నారు. నాడు అమెరికా ఈ ముప్పును తీవ్రంగా పరిగణించిందని, అందుకే ఇస్లామాబాద్ నుండి అమెరికన్ కుటుంబాలను ఖాళీ చేయించామని అన్నారు. ఆ సమయంలో వాషింగ్టన్ దృష్టి అల్ ఖైదా, ఆఫ్ఘనిస్తాన్‌పైననే ఉందని, అందుకే భారతదేశ ఆందోళనలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదని ఆయన వివరించారు. 2008 ముంబై దాడుల గురించి కిరియాకౌ మాట్లాడుతూ ఈ దాడుల వెనుక పాకిస్తాన్ మద్దతు కలిగిన కశ్మీరీ ఉగ్రవాద గ్రూపుల హస్తం ఉందని అమెరికా నిఘా సంస్థలు భావించాయన్నారు. పాకిస్తాన్.. భారతదేశంలో ఉగ్రవాదాన్ని వ్యాపింపజేస్తోందని ఆయన అన్నారు. పార్లమెంట్, ముంబై దాడుల తర్వాత భారత్ సంయమనం పాటించిందని, అయితే ఇప్పుడు భారత్ వ్యూహాత్మక సహనాన్ని కలిగి ఉండలేని స్థితిలో ఉందని ఆయన అన్నారు. ఎప్పుడు యుద్ధం వచ్చినా, భారత్ చేతిలో పాకిస్తాన్ ఓడిపోతుందని ఆయన కిరియాకౌ హెచ్చరించారు. నిరంతరం భారతీయులను రెచ్చగొట్టడంలో అర్థం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

# మరోసారి తీవ్ర వివాదాల్లో తెలంగాణ యూనివర్సిటీ

**నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లా డిచ్పల్లిలోని చిక్కుకుంది. వర్సిటీలో అక్రమ పదోన్నతుల తతంగం తెరపైకి రావడం, ఈ వ్యవహారం వెనుక పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడం తీవ్ర కలకలం రేపుతోంది. 2014 నాటి వివాదాస్పద నియామకాలకు సంబంధించిన కేసు కోర్టులో నడుస్తుండగానే, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు కట్టబెట్టేం దుకు ఉన్నతాధికారులు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.యూనివర్సిటీలో 2014లో జరిగిన నియామకాలు మొదటి నుంచీ వివాదాస్పదంగా ఉన్నాయి. సుమారు 30 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 20 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలపై అప్పట్లో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఈ నియామకాలపై కొందరు హైకోర్టును ఆశ్రయించగా, డబ్ల్యూపీ నెం. 11135 కింద కేసు విచారణలో ఉంది. ఈ నియామకాలు, తదనంతర చర్యలు కోర్టు తుది తీర్పునకు లోబడే ఉండాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అయినప్పటికీ, వర్సిటీ అధికారులు ఆ వివాదాస్పద నియామకాల జాబితాలో ఉన్నవారికే ఇప్పుడు పదోన్నతులు ( కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్) కల్పించేందుకు ఫైళ్లను పరుగులు పెట్టిస్తున్నారని సమాచారం.పదోన్నతుల కోసం మొదట జీవో 14 ప్రకారం దరఖాస్తులు స్వీకరించిన అధికారులు, ఇప్పుడు కొందరికి లబ్ధి చేకూర్చేందుకు జీవో15ను కూడా తెరపైకి తెచ్చారని ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం పదోన్నతి పొందాలంటే నిర్దిష్ట సంఖ్యలో పరిశోధన పత్రాలు (రీసెర్చ్ పేపర్లు) యూజీసీ కేర్ లిస్ట్లో ప్రచురితమై ఉండాలి. అయితే, ప్రస్తుతం పదోన్నతుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో చాలా మందికి, కనీసం ఒక్కరికి కూడా నిబంధనల ప్రకారం సరైన పరిశోధన పత్రాలు లేవన్నది బహిరంగ రహస్యం. పాత జీవో ప్రకారం అవసరమైన అర్హతలు, పరిశోధన పత్రాలు లేకపోయినా, ఉన్నతాధికారులు కేవలం ముడుపులే కేంద్రంగా అనర్హులకు అందలమెక్కిస్తున్నారని తీవ్ర విమర్శలు వస్తున్నాయి.వర్సిటీలోని కామర్స్, లా, ఫార్మసీ, కంప్యూటర్ సైన్స్ వంటి అన్ని విభాగాల్లో పదోన్నతుల కోసం స్క్రూటినీ ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. అయితే, ఒక్క సోషల్ సైన్స్ విభాగానికి సంబంధించిన ఫైలును మాత్రం ఉన్నపళంగా ఆపివేయడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. లోలోపల జరుగుతున్న అవినీతి బాగోతమే దీనికి కారణమని వినిపిస్తుంది. స్వలాభం కోసం ఇష్టరీతిగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఓ ముఖ్య పరిపాలనా అధికారి ఇదంతా నడిపిస్తున్నారని వర్సిటీ కోడై కూస్తోంది.ఒంటెద్దుపోకడలు పోతున్నా సదరు అధికారిపై, విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. సాక్షాత్తూ సదరు అధికారి విద్యార్హతపైనే అనుమానాలు ఉన్నాయని చెబుతున్నారు. మూడేళ్ల కోర్సు రెండేళ్లలో ఎలా చేశారో అర్థంకాక జుట్టు పీక్కుంటున్నామని విస్మయం వ్యక్తం



చేస్తున్నారు. ఈ విషయం విచారణలో ఉండగానే , సదరు అధికారి సచ్చిల్లుడి మాదిరి, పదవులు, పదోన్నతులు అనుభవించడం జరుగుతుందని పేర్కొంటున్నారు. పైపెచ్చు తానో నికార్సయిన అధికారిగా చెప్పుకుంటూ, కింది ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం విశేషం.ఇలాంటి అధికారి వల్లనే, కోర్టు పరిధిలోనున్న పదోన్నతుల ఫైల్, మల్లిపురుడు పోసుకుంటుందని ఆరోపిస్తున్నారు. ఈ అక్రమాల భాగోతంలో భాగంగా, గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్గా పనిచేసి సస్పెన్షన్కు గురైన ఓ సహా ఆచార్యుడికి (కామర్స్ విభాగం) సైతం పదోన్నతి కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అతని సస్పెన్షన్ కాలాన్ని సర్వీసుగా ఎలా పరిగణలోకి తీసుకుంటారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇదే తరహాలో రిజిస్ట్రార్గా గతంలో పనిచేసి, సస్పెన్షన్ వేటుకు గురైన మరో అధికారిపై ఇంతవరకు మెమో కూడా ఇవ్వని ఉన్నతాధికారులు, ఇప్పుడు ఆయనకు పదోన్నతి కోసం స్క్రూటినీ ఎలా నిర్వహిస్తారన్నది అంతుచిక్కడం లేదు. నిబంధనలకు వ్యతిరేకంగా వీరి సస్పెన్షన్ కాలాన్ని కూడా సర్వీసులోకి జోడిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పదోన్నతుల అక్రమాలకు బలం చేకూరుస్తున్నాయి అక్రమాల తతంగం మొత్తం ఓ ప్రధాన పాలన అధికారి కనుసన్నల్లోనే జరుగుతోందని, ఆయన ఒంటెద్దు పోకడల వల్లే వైస్ ఛాన్సలర్ యాదగిరి రావు ఇరకాటంలో పడుతున్నారని వర్సిటీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూనివర్సిటీలో విద్యార్థులకు కనీస వసతులైన హాస్టళ్లు, మరుగుదొడ్లు వంటివి కల్పించడంపై దృష్టి పెట్టలేని ఉన్నతాధికారులు, కోర్టు వివాదాల్లో ఉన్న నియామకాలకు, అర్హతలు లేనివారికి పదోన్నతులు కల్పించడం కోసం ఇంతగా ఆరాటపడటం వెనుక భారీగా ముడుపులు చేతులు మారాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గవర్నర్ లేదంటే యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పేషీ ఈ వ్యవహారంపై జోక్యం చేసుకోవాలని విద్యార్థి సంఘాలు, మేధావులు కోరుతున్నారు.లేదంటే తామే గవర్నర్ ను కలిసి, న్యాయం కోరుతామని హెచ్చరిస్తున్నారు. ఆందోళనకు సిద్ధమని ప్రకటిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని, అనర్హులకు పదోన్నతులు రాకుం డా చూడాలని కోరుతున్నారు. సచ్చీలుడిగా నటిస్తూ, చాపకింద నీరులా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సదరు పరిపాలన అధికారిపై చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. రెగ్యులర్ ప్రొఫెసర్ల అర్హతలపై పూర్తి విచారణ జరపాలని, కోర్టు ఆదేశాలకు లోబడి నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నారు. ఒకవేళ కోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే, సదరు ప్రొఫెసర్లు రిటైర్డ్ అయితే, వాళ్ళు పొందిన సొమ్ము ఎలా రికవరీ చేస్తారని ప్రశ్నిస్తున్నారు.2014 రిక్రూట్మెంట్ అక్రమమని కోర్టులో కేసులున్నపుడు, వాళ్ళ ఎంపికనే చెల్లదని వాదిస్తున్నప్పుడు, అర్ధరాత్రి జాబ్లో జాయిన్ అయిన ఉద్యోగు లకు, ఇంకా పదోన్నతి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అంటున్నారు. ఇకనైనా వీసీ యాదగిరి రావు ఆలోచించి, వర్సిటీ పరువు గంగలో కలవకుండా చూడాలని విన్నవిస్తున్నారు. యూనివర్సిటీకి నష్టం చేకూర్చవద్దని కోరుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఉన్నత విద్యామండలి, వీసీ నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి వద్దనే ప్రస్తుతం విద్య శాఖ ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఏదైనా తేడా జరిగితే, అధికారులంతా జైలు ఊచలు లెక్కించక తప్పదని, దీన్ని వర్సిటీ అధికారులు గుర్తించాలని హెచ్చరిస్తున్నారు. మరి ఉన్నతాధికా రులు ఏం చేస్తారో చూడాలి.

# రైతన్నలపై దెబ్బ మీద దెబ్బ

**మహబూబ్ నగర్ :** రైతన్నలపై దెబ్బ మీద దెబ్బ పడింది. ఆరుగాలం కష్టించి పండించుకున్న పంటను ఆరబోసుకుందామంటే వరుణుడు ఆగ్రయించాడు. వాతావరణ మార్పుల వల్ల కురిసిన వర్షాలకు రోడ్లపై ఆర పోసుకున్న ధాన్యం తడిసి ముద్దయింది. కోత కోయని వరి పంట నేలవైపులు చూస్తోంది. పెట్టుబడి పెట్టి, నిత్యం పంటనే జీవనాధారంగా భావించిన రైతన్నకు నష్టమే ఏర్పడింది. వచ్చిన దిగుబడులను ఆరబోసుకొని అమ్ముకుందామంటే వర్షం దెబ్బ కొట్టింది. ఆరబోసుకున్న దాని వర్షం నీటితో తడిసిపోయి మొలకెత్తగా, కోతుకో లేని వరి పంటలు వర్షం దాటికి నేల చూపులు చూస్తున్నాయి. వర్షం ప్రభావంగా జిల్లా వ్యాప్తంగా దీపావళి రోజు కురిసిన వర్షాలకు అంతటా పండుగ సంబరాలు జరుపుకుంటుంటే, అన్నదాతలు మాత్రం లబో దిబో అంటున్నారు. కాపాడుకున్న వరి ధాన్యాన్ని ఆరబోసుకొని అమ్ముకుందామంటే అకాల వర్షాలు తమను నిండా ముంచాయని రైతులు వాపోతున్నారు. కోత కోసిన వరి ధాన్యాన్ని రోడ్ల కి ఇరువైపులా ఆరబెట్టినప్పటికీ అకస్మాత్తుగా కురిసిన వర్షాలు కర్షకులను కంట నీరు పెట్టించాయి.అక్టోబర్ మాసంలో కోత కోసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టుకుని ధాన్యపు కొనుగోలు కేంద్రాలకు సిద్ధమవుతున్న రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఎంత మాత్రం పట్టింపు లేదని రైతుల ఆరోపిస్తున్నారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించినట్లయితే వచ్చిన దిగుబడులకు అందే పైకం



సరిపోతుందని ఆలోచనలో రైతులు ఉన్నారు. కానీ సర్కారు ఆలస్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు రెడీ అవుతున్న తరుణంలోనే అకాల వర్షాలు రైతులు ఆర్థికంగా ఇబ్బంది పెట్టి స్థితికి తీసుకొచ్చాయి. చాలా చోట్ల వరి పంటను కోయలేని పరిస్థితి ఏర్పడింది. ఇటు కోసిన వరి పంటను వానలు తడిసి ముద్ద చేయగా, కోయని పంటపై కురిసిన వర్షాలు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. అధికారుల నిర్లక్ష్యమో, పాలకుల లక్ష్యము కాని రైతులు మాత్రం నిండా

# కవితపై భూ కబ్జా ఆరోపణలు

**రంగారెడ్డి :** ఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చి జాగృతి పేరుతో రాజకీయం కాని రాజకీయం చేస్తున్న కవిత నాలుగు నెలల పాటు జనంలో ఉండేందుకు జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ సమయంలో ఆమెపై సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. కవిత, ఆమె భర్త వేల కోట్ల విలువైన భూమిని కబ్జా చేశారని డాక్యుమెంట్లతో సహా కొంత మంది ఎంపీ ఈటల రాజేందర్ కు ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కూకట్ పల్లి ఎమ్మార్వో కార్యాలయ పరిధిలోని బాలానగర్ సమీపంలో ఎఆఖఒ కు చెందిన సర్వే నంబర్ 2010/4 భూమి లో కవిత భర్త అనిల్ , ఏవీ రెడ్డి అనే వ్యక్తులు కలిసి ఈ కబ్జా చేశారని ఈటలకు అందిన ఫిర్యాదులో ఉంది. ఈ ఏవీ రెడ్డి ముఖ్య మంత్రికి సన్నిహితుడని కూడా వారు ఆరోపించారు. ఓవర్ లాప్ భూ సర్వే నంబర్ల ఆధారంగా చేసుకొని తతంగం నడిపించారని స్థానికులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూమి విలువ రెండు వేల కోట్లు ఉంటుందని చెబుతున్నారు.కవిత భర్త అనిల్ పేరు మీదనే ఆ భూమి ఉంది. ఇప్పుడు అక్కడ భారీ నిర్మాణాలు చేస్తున్నారని , ఫ్లాట్స్ కట్టి అమ్మకాలు మొదలు పెట్టారని ..అసలు కవిత భర్త అనిల్ కు ఇక్కడ భూమి ఎలా వచ్చింది అన్నదానికి సమాధానం లేదని వారంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక భూబదిలీ జరిగిందని , దీంట్లో కవిత భర్త అనిల్ కుమార్ , ఏవీ రెడ్డి ప్రత్యక్షంగా ఉన్నారని వారు చెబుతున్నారు. 20 ఎకరాల భూమిని కాపాడాలని , ఆ ప్రభుత్వ భూముల్లో పాఠశాల , హాస్పిటల్ వంటి ప్రజోపయోగ నిర్మాణాలు జరిగేలా చూడాలని ఈటలను కోరారు. తాము అనేకసార్లు హైడ్రా కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారు చెబుతున్నారు. ఈ ఆరోపణలు చిన్నవి కాదు. తెర వెనుక ఎవరూ లేకుండా.. వచ్చి ఫిర్యాదు చేయరు. తన నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న వ్యవహారం కాబట్టి.. సమాచారం ఉండటంతోనే ఈటల రాజేందర్ తన అనుచరులతో తనకే వినతి పత్రం ఇప్పించుకునేలా చేశారని భావిస్తున్నారు.

## మోసాన్ని మోసంతోనే జయించాలి

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్పేట్ డివిజన్ బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షుడు తోట మహేష్ ముదిరాజ్, తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట మహేష్తో పాటు ఆయన అనుచరులకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వాస్తవం కాలేదని, పేదల ఆశలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కష్టాలు తగ్గాయి. ఉచిత మంచినీళ్లు, బస్తీ దవాఖానాలు, రూ.5 భోజనం, పింఛన్లు, రంజాన్ తోఫాతో పాటు అనేక పథకాలు అమలు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను బకాయిలతో ముంచేసింది. వృద్ధులు, రైతులు, మహిళలు అందరిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం మోసపోయాం.. కానీ ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజలు మోసపోవద్దు. అందుకే మేం కూడా జూబ్లీహిల్స్కు వచ్చి ప్రచారం చేస్తామని గ్రామల నుంచి రైతులు, ప్రజలు చెబుతున్నారని అన్నారు. మోసాన్ని మోసంతోనే జయించాలి. ప్రజల నిజమైన అభివృద్ధి కోసం బీఆర్ఎస్ను మళ్లీ అధికారంలోకి తేవాలి. తెలంగాణలోని గరీబోళ్లు, కార్మికులు, రైతులు అందరూ జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారు. జైత్రయాత్ర ఇక్కడి నుంచే ప్రారంభమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. వచ్చే నెల 11న జరిగే పోలింగ్లో బీఆర్ఎస్కు ఓటు వేయాలని కేటీఆర్ కోరారు. “మీ ఓటు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కేసీఆర్ పాలనలో సాధించిన అభివృద్ధిని కాపాడుకుందాం” అని ఆయన పిలుపునిచ్చారు.

## ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష.. తెలంగాణలో ఎస్ఐఆర్

-మొదటిపేజీ తరువాయి

సూచించారు. తదుపరి సమీక్షా సమావేశం నవంబర్ 1, 2025న వీడియో కాన్ఫరెన్స్ రూపంలో నిర్వహించబడనుందని, అప్పటికి అన్ని పనులు పూర్తవ్వాలని ఆయన కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఉప ముఖ్య ఎన్నికల అధికారి హరి సింగ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇటీవల సుధర్శన్ రెడ్డి ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల జాతీయ సమావేశంలో పాల్గొన్నట్లు తెలిసింది. ఆ సమావేశంలో ఎన్నికల జాబితా నిర్వహణలో సాంకేతికత వినియోగం, పారదర్శకత పెంపు, ఓటర్ల సేవల మెరుగుదల మరియు ఉత్తమ పద్ధతుల అమలు వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సీఈఓ సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా, తప్పులేని, సమగ్ర ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం ఎన్నికల శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## అమరవీరులకు చేతులెత్తి నమస్కరిస్తూ, క్షమాపణ కోరుతున్నా

-మొదటిపేజీ తరువాయి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో తాను ఎంపీగా, ఎమ్మెల్సీగా ప్రజా సేవ చేశానని గుర్తు చేశారు. మంత్రి పదవి లేనందున తనకు అధికారికంగా సంతకం చేసే అవకాశం లేక అమరవీరుల కుటుంబాలకు పరిహారం విషయంలో న్యాయం చేయలేకపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల కుటుంబాల్లో కొందరికి మాత్రమే ప్రభుత్వం నుంచి డబ్బు అందిందని, మిగతా కుటుంబాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పలు అంతర్గత వేదికలపై ఈ విషయాన్ని తాను చాలాసార్లు లేవనెత్తానని, మిగతా అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలా చూడాలని కోరానని తెలిపారు. ఈ విషయంలో తాను తగినంత పోరాటం చేయలేదని, అమరవీరుల కుటుంబాలకు డబ్బులు అందేవరకూ పోరాడాల్సిందని చెప్పారు. అందుకే ఇప్పుడు అమరవీరుల కుటుంబాలకు క్షమాపణ చెబుతున్నానని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ప్రతీ అమరవీరుల కుటుంబానికీ రూ.కోటి చొప్పున అందజేయాలని రేవంత్ రెడ్డి సర్కారును కవిత డిమాండ్ చేశారు. అమరవీరుల స్థూపం సాక్షిగా పన్నెండు వందల అమరవీరుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఈ ప్రభుత్వం నుంచి ఇప్పిస్తానని, లేదంటే ప్రభుత్వాన్ని మార్చైనా సరే ఇప్పిస్తానని కల్వకుంట్ల కవిత ప్రమాణం చేశారు.

## అంబేద్కర్ విగ్రహం దగ్గర తేల్చుకుందాం..



రాష్ట్ర కేబినెట్ సమావేశంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన ‘దండుపాళ్యం బ్యాచ్’ వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ హరీశ్ రావుకు ఆయన సవాల్ విసిరారు. హైదరాబాద్లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు తాము వస్తామని, చర్చకు మీరు వస్తారా? అని సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేటలో ఈరోజు మీడియాతో మాట్లాడిన అడ్లూరి లక్ష్మణ్.. హరీశ్ రావు వ్యాఖ్యలు చాలా బాధ కలిగించాయన్నారు. “ఒక ఉద్యమ నాయకుడు అయి ఉండి కేబినెట్ను అలా సంబోధించడం సిగ్గుచేటు. 2004లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో హరీశ్ రావు మంత్రిగా పనిచేశారు, ఆ విషయం ఆయన మరవొద్దు. మా కేబినెట్ మీటింగ్ ప్రజల అవసరాల కోసమే... అంతే తప్ప, దండుపాళ్యంలా దోచుకోవడానికి కాదు” అని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు ఇలా మాట్లాడటం దారుణమన్నారు. ఒక మాజీ ఎమ్మెల్యేతో, తన భజన మండలితో తనను తిట్టించడం ఎంతవరకు సమంజసమని హరీశ్ను ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు కూడా కాకముందే ఇంతగా టార్గెట్ చేయడం సరికాదన్నారు. దళిత ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం లాంటి హామీలను బీఆర్ఎస్ నెరవేర్చిందా? అని నిలదీశారు. పదేళ్లలో ఒక్కరికైనా నియామక పత్రం ఇచ్చారా? అని అడిగారు. “ముఖ్యమంత్రిని, మంత్రులను ఏకవచనంతో మాట్లాడటం సరికాదు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూనే మేము సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలే మాకు బుద్ధి చెబుతారు” అని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ను కేంద్రం ఎందుకు అమలు చేయడం లేదో రాష్ట్రంలోని ఇద్దరు కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తనకు ఆస్తులు, ఫామ్ హౌస్ల కన్నా దళితుల ఆత్మగౌరవమే ముఖ్యమని, త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్, గ్రామస్థాయి ఎన్నికల్లో ప్రజలు ఎవరికి మద్దతిస్తారో చూద్దామని అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు.

## జాయింట్ కలెక్టర్ పదవి రద్దు!

-మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తారు. వీళ్లు అన్ని రకాల భూముల వివరాలను పరిశీలించడం, అవకతవకలు ఉన్నవాటిపై విచారణ నిర్వహించడం, ముఖ్యంగా అటవీ భూములకు సంబంధించిన ప్రకటనలు జారీ చేయడం వీరి బాధ్యత. అటవీ ప్రాంతంలోకి యథేచ్ఛగా ప్రవేశించే అధికారం వీరికి ఉంటుంది. అడవుల పరిరక్షణ వీరి ముఖ్య విధి. ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్గా కొత్త బాధ్యతలు అప్పగించినప్పటికీ, అదనపు కలెక్టర్లుగా వారి సాధారణ పరిపాలనా విధులను కూడా నిర్వహించాల్సి ఉంటుంది. అదనపు కలెక్టర్ పదవిలో ఉన్న అధికారులు కలెక్టర్కు సహాయంగా రెవెన్యూ కార్యకలాపాలు, భూముల కేటాయింపులు, పౌరసరఫరాలు, భూభారతి వంటి అంశాలన పర్యవేక్షించేవారు. అదే విధంగా గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాల స్థానిక సంస్థల అభివృద్ధి ప్రణాళికలను చూసుకుంటారు. పరిశుభ్రత, పచ్చదనం వంటి ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు, వాటిని సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షిస్తారు మరియు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తర్వాత వీరు ముఖ్యంగా ఉంటారు.

## సంపాదకీయం

# ఆందోళనకరంగా ప్రపంచ ఆర్థికం

కోవిడ్ –19 దాపురించిన నాటి నుంచి నేటి వరకు దాదాపు అన్ని దేశాలు ఆర్థిక అస్థిరత్వంతో తల్లడిల్లుతున్నాయి. నేటికీ చాలా దేశాల్లో పూర్తి స్థాయిలో వ్యవసాయ పారిశ్రామిక సేవా రంగాలు పుంజుకోలేదు..ప్రజల్లో కొనుగోలు శక్తి క్షీణించింది.. ముఖ్యంగా మన దేశంలో పేద మధ్యతర గతి ప్రజలు కరోనా వైరస్ సృష్టించిన విలయతాండవం నుంచి నేటికీ తేరుకోలేదు..వలస వెళ్లిన వారు స్వస్థలాలకు చేరుకుని, తిరిగి వెళ్ళలేదు.. దీంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయారు...అల్ప ఉపాధితో కాలం గడుపు తున్నారు. దీనికి తోడు అధిక ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుదలతో బ్రతుకులు బహు భారంగా మారాయి.. నిన్నటి వరకూ జీఎస్‌టీ భారం.. ఇదే సమయంలో విద్యా, వైద్య వైద్యం ప్రైవేటీకరణ కారణంగా, సంపాదించిన ఆదాయం కాస్త వీటిపై ఖర్చు చేయడం ద్వారా, దాదాపు డెబ్బై శాతం కుటుంబాలు అప్పులు ఊబిలో చిక్కుకుపోయాయి.. దేశంలో నేటికీ ఎనభై శాతం మంది ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్, ఉచిత బియ్యం పథకంపై జీవనం సాగిస్తున్నారు.. అయితే విచిత్రంగా దేశంలో మిలియనీర్లు, బిలియనీర్ల సంఖ్య పెరిగింది.. సంపద కేంద్రీకృతం అయింది. ముఖ్యంగా జీడీపీ పెరుగుతోంది.. దీంతో ప్రపంచంలోనే అతిపెద్ద నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతోంది.. వాస్తవానికి ఈ జీడీపీకి, దేశంలో ఎనభై శాతం ఉన్న పేద మధ్యతరగతి ప్రజల ఆదాయానికి, జీవన ప్రమాణాలకు, ఆర్థిక పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉంది. నేటికీ పేదరికం భారీ స్థాయిలో ఉంది. చాలా మంది వేతనాలు కనీసం మూడు పూటలా భోజనం చేయడానికి సరిపోవడం లేదనేది కఠోర వాస్తవం... ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0తో పలు వస్తువులపై పన్నులను తగ్గించినా, ఆశించిన స్థాయిలో అమ్మకాలు జరగలేదు అని గణాంకాలు చెబుతున్నాయి.. దీనిని బట్టి చూస్తే మన దేశంలో ప్రజల ఆర్థిక పరిస్థితిని, కొనుగోలు శక్తిని అంచనా వేయవచ్చు. మొదటగా కరోనా వైరస్ సృష్టించిన విలయ తాండవం.. తదుపరి రష్యా – ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ – పాలస్తీనా గాజాపై యుద్ధం, ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న టారిఫ్ నిర్ణయాలు.. మొత్తం ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నాయి... అమెరికా డాలర్ విలువ క్షీణిస్తుంది. అమెరికా ఆంక్షల వల్ల యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. చైనాలో పరిస్థితి గోప్యంగా ఉన్నా, కొంతమేరకు అక్కడ వస్తు ఎగుమతులు లేక పరిశ్రమలు మూతపడ్డాయి అని నిఘా వర్గాలు తెలుపుతున్నా యి.. ఇక 'జపాన్' లో వృద్ధ జనాభా ఎక్కువగా ఉండడంతో శ్రామిక శక్తి తగ్గుతుంది.. ఇక మన ఇరుగు పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, పాకిస్తాన్, మయన్మార్ రాజకీయ అస్థిరత్వంతో వాటి ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. కొన్ని దేశాలు మినహా, దాదాపు ప్రపంచంలోని అన్ని దేశాలు ఇదే పరిస్థితి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రపంచ దేశాల్లో ఆర్థిక పరిస్థితులు మెరుగు పరుచుకోవాలి అంటే ముఖ్యంగా దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, స్నేహ సంబంధాలు మెరుగు పరుచుకోవాలి. ఆధిపత్య ధోరణి తగ్గించుకోవాలి.. అన్ని దేశాలు ఒకరికి ఒకరు సహకరించుకోవాలి. ఎగుమతి దిగుమతి సుంకాలు అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో ఉండాలి. వలస వ్యతిరేకత ఉండరాదు.. ప్రతీకార సుంకాలతో పగలు పెంచుకోరాదు.. ముఖ్యంగా యుద్ధాలు జోలికి పోకుండా, సమస్యలను చర్చలు ద్వారా పరిష్కరించుకోవాలి. అగ్రదేశాలు ఆదర్శంగా ఉండాలి.. అంతేకాని అజమాయిషీ, ఇతర దేశాలపై అధికారం చెలాయించడానికి ప్రయత్నం చేయరాదు. అలాగే ఆయా దేశాల్లో ఉన్న అంతర్గత బహిర్గత సమస్యలను చర్చలు ద్వారా పరిష్కరించుకోవాలి.. ఇరుగు పొరుగు దేశాల మధ్య సత్ సంబంధాలు కలిగి ఉండాలి. ప్రభుత్వ రంగ ఆధీనంలో కీలక రంగాలు ఉండాలి. ఉచిత పథకాలకు స్వస్తి పలకాలి.. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలి. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంచాలి. విద్యా, వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలి.. వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. రైతులకు భరోసా కల్పించాలి.. అప్పుడు మాత్రమే ప్రతీ దేశం స్వయం సమృద్ధి చెందుతాయి.. ప్రజలు యువత ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతాయి.. ఆర్థిక అస్థిరత్వం తొలగిపోవాలంటే అన్ని దేశాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలి.. అప్పుడు మాత్రమే గ్లోబల్ ఎకానమీ గ్లోరిగా ఉంటుంది..

# శాంతిస్థాపనలో ఐరాస విఫలమైందా?



2వ ప్రపంచయుద్ధం నేర్పిన గుణపాఠాలను పునాదులుగా చేసుకొని 26 జూన్ 1945 రోజున 51 దేశాలు తీసుకున్న నిర్ణయంతో 24 అక్టోబర్ 1945 రోజున ఐక్యరాజ్యసమితి (ఐరాస) స్థాపించబడే ఒక సంస్థ అనివార్యంగా ఏర్పడింది. 'యునైటెడ్ నేషన్స్' అనే పదాన్ని అప్పటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ రూపొందించారు. అమెరికాలోకి న్యూయార్క్ ప్రధాన కేంద్రంగా ప్రారంభమైన ఐరాసలో నేడు 193 (రెండు పరిశీలన దేశాలుగా ఉండగా) దేశాలు సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. స్వతంత్ర దేశాలుగా గుర్తింపు పొందని నార్థ్ సైప్రస్, సొమాలిల్యాండ్, అబ్కాజియా లాంటి రాజ్యాలకు ఐరాస సభ్యత్వం ఇవ్వలేదు. వాటికన్ సిటీ, పాలస్తీనాలు సభ్యత్వాన్ని పొందలేదు. గత 80 సంవత్సరాలుగా ప్రపంచ దేశాల మధ్య విభేదాలను పరిష్కరించే తటస్థ వేదిక రూపంలో మధ్యవర్తిత్వం వహిస్తూ, పలు వివాదాల పరిష్కారానికి నిర్విరామం కృషి చేస్తూ, మానవాళికి కరోనా మహమ్మారి లాంటి ప్రకృతి విపత్తు జరిగినపుడు ప్రజలను చైతన్యపరిచే ఐక్యరాజ్యసమితి ""ఎనిమిది దశాబ్దాల వ్యవస్థాపక వేడుకలు' చేసుకుని శతాబ్ది ఉత్సవాల స్థాయికి ఎదగడానికి ఉవ్విళ్లూరుతూ విశ్వ మానవళికి సేవలు అందించడం సంతోషదాయకం. ఐరాస జనరల్ అసెంబ్లీ తీర్మానం ప్రకారం ప్రతియేటా 24 అక్టోబర్ రోజున సభ్యదేశాలు "ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించుట జరుగుతోంది. ప్రపంచ మానవాళిని విపత్తులు, పలు యుద్ధాలు, వాతావరణ ప్రతికూల మార్పులు కల్లోల పరుస్తున్న వేళ, దేశాలన్ని ఆర్థిక, సామాజిక, ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న అకాలంలో ఐరాస 79వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకోవలసి వస్తున్నది. అత్యవసర సమయాల్లో సత్వరమే స్పందిస్తూ, ప్రపంచ దేశాలకు తగు పరిష్కారాలను సూచిస్తూ, ప్రపంచశాంతి స్థాపన యజ్ఞంలో తన వంతు బాధ్యతలను నిర్వహిస్తున్న ఐరాస సేవలు ప్రశంసనీయమని కొనియాడబడుతున్నప్పటికీ ప్రస్తుతం కొనసాగుతున్న ఉక్రెయిన్–రష్యా, ఇజ్రాయిల్ – పాలస్తీనా యుద్ధాలకు మధ్యవర్తిత్వం సఫలం కాకపోవడం, పేపర్ టైగర్‌గా మారడంతో ఐరాస ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని విమర్శలు వింటున్నాం. ఐరాస అధికార భాషలుగా అరాబిక్, చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్ మరియు స్పానిష్‌లు గుర్తించబడ్డాయి. ఐరాసలో ముఖ్యమైన 6 విభాగాలలో జనరల్ అసెంబ్లీ, సెక్యూరిటీ కౌన్సిల్, ఎకనమిక్ అండ్ సోషల్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్, సెక్రటేరియట్ మరియు ట్రస్టీషిప్ కౌన్సిల్‌లు (క్రియాశీలంగా లేదు) వస్తాయి. ఐరాస ప్రధాన విధులలో అంతర్జాతీయ శాంతి మరియు భద్రతల స్థాపన, దేశాల మధ్య స్నేహబంధాలను నెలకొల్పడం జరుగుతున్నది. దేశాల మధ్య నెలకొన్న ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మరియు మానవీయ సమస్యకు పరిష్కారాలు చూపుతూ, మానవహక్కులను కాపాడుతూ మౌళిక స్వేచ్ఛను కల్పించడం జరుతున్నది. విపత్తులు, యుద్ధాలు విజృంభించిన వేళ ప్రజలను జాగృత పరచడం, పర్యావరణ కాలుష్య నియంత్రణ, భూగోళాన్ని పరిరక్షించడం లాంటి అతి ముఖ్యమైన అంశాలలో ప్రపంచ దేశాలను చైతన్య పరచడం జరుగుతున్నది. దేశాల మధ్య సమానత్వం, నమ్మకాలను గౌరవించడం, దేశ అంతర్గత సమస్యలకు దూరంగా ఉండడం, సరిహద్దు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించడం లాంటి సూత్రాల ఆధారంగా ఐరాస పని చేస్తున్నది. ఐరాసకు అవసరమైన నిధులను సభ్యదేశాలే అందిస్తాయి. ఐరాసలో ముఖ్య ఏజన్సీలుగా యునిసెఫ్, ఐయల్ఓ, యఫ్ఏఓ, డబ్ల్యూహెచ్ఓ, ఐయంయఫ్, వరల్డ్ బ్యాంక్ లాంటి 15 ఏజన్సీలు తమ తమ విధులను నిర్వహిస్తున్నాయి. అంతర్జాతీయ శాంతి స్థాపనలో ప్రధాన భూమిక నిర్వహిస్తున్న యుయన్ఓ భద్రతా మండలి (సెక్యూరిటీ కౌన్సిల్)లో ఐదు అగ్రరాజ్యాలు అమెరికా, రష్యా, యుకె, ఫ్రాన్స్, చైనాలు శాశ్వత సభ్యులుగా వీటో పవర్‌ను కలిగి ఉంటాయి. భద్రతా మండలిలో మరో 10 దేశాలకు 2 సంవత్సరాల వ్యవధితో తాత్కాలిక వీటో లేని సభ్యత్వాన్ని కల్పిస్తారు. ఇండియా తాత్కాలిక సభ్యత్వ దేశంగా సేవలందించడం జరిగింది. ప్రస్తుత సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ ముఖ్య పరిపాలనాధికారిగా (సిఏఓ) సేవలందిస్తున్న ఐరాస నిర్దేశిత నియమాలను తీవ్రంగా ఉల్లంఘించిన దేశాన్ని భద్రతా మండలి సిఫార్సుతో జనరల్ అసెంబ్లీ ఆ దేశ సభ్యత్వాన్ని రద్దు కూడా చేయవచ్చు. ప్రపంచ దేశాల్లో ఒక ప్రధానమైన 145 కోట్ల జనాభాతో కూడిన దేశంగా భారత్‌కు భద్రతామండలిలో చోటు దక్కకపోవడం, చైనా లాంటి దేశాలు అడ్డుపుల్లలు వేయడం విస్మయాన్ని కలిగిస్తున్నది. ఆవిర్భావం నుంచి నేటి వరకు ఐరాస నిర్వహించిన పాత్ర ప్రశంసనీయంగా ఉంటూనే కొన్ని సందర్భాలలో నిరాశనే మిగిల్చిందని చరిత్ర చెబుతోంది. అనేక ఆటంకాలు, సవాళ్ల నడుమ తన ఉనికిని చాటుకుంటూ, ప్రపంచదేశాలలో శాంతి స్థాపన దిశగా అడుగులు వేస్తున్నది. ఐరాస చరిత్రలో ఎన్ని మైలురాళ్ళు దాటినా, కొన్ని విషమ పరిస్థితులలో తగు న్యాయం చేయలేక పోయిందనే విమర్శలను మూటకట్టుకుంది. అమెరికా – ఇరాక్‌ల మధ్య వివాదం, సూడాన్‌లో అకాల మరణాలను అరికట్టడం, నేడు కొనసాగుతున్న యుద్ధాలకు ముగింపు పలకడం లాంటి సందర్భాల్లో ఐరాస విఫలమైందని తెలుస్తున్నది. ఐరాస ఎదుర్కొంటున్న సవాళ్ళలో పేదరికం, అనారోగ్య సమస్యలు, పర్యావరణ కాలుష్యం, దేశాల మధ్య సంఘర్షణలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, హింస, ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలు, అయుధ సంపత్తి విస్తరణ లాంటివి ముఖ్యమైనవి గుర్తించబడినవి. నేడు భీకరంగా జరుగుతున్న యుద్ధాలతో పాటు అమెరికా చైనాల మధ్య నెలకొన్న ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణం ఐరాస లక్ష్యాలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అగ్రరాజ్యాల ఆదిపత్య ధోరణిలతో ఐరాస కార్యదక్షత అయోమయంలో పడుతున్నదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆయుధాలతో అగ్రరాజ్య స్థాయి సాధ్యపడదని, విశ్వమానవాళికి సుఖ సంతోషాలు పంచగలగడమే పెద్దరికం అవుతుందని అగ్ర దేశాలు గుర్తించాలి. ప్రపంచశాంతి స్థాపనలో ఐరాస పెద్దన్న వలె నిలబడి, దేశాల మధ్య విభేదాలను చెరిపి, అవసరమైతే కొరడా ఝులిపి, సహకార భావనను పెంచి, ప్రపంచ కుగ్రామాన్ని సుందర నివాస ప్రదేశంగా నిర్మించాలని ఆశిద్దాం. ఐరాసను గౌరవిద్దాం, ప్రపంచశాంతికి పునాదులు వేద్దాం.

# ఈ వివక్షకు అంతమెప్పుడు?

సోదరభావం, సమానత్వం దిశగా, అభివృద్ధి పథంలో దేశ ప్రజలు అడుగులు వేయాలని సాధించుకున్న స్వాతంత్ర్య స్ఫూర్తి మసకబారే ఈ ధోరణి ఈమధ్య కాలంలో బాగా పెరిగిపోయింది. చిన్నపల్లె నుంచి దేశ రాజధాని వరకూ కుల, మత వివక్ష భూతం విరుచుకుపడుతోంది. ఇది ఆందోళన కరం. ఇటీవల హర్యానాలో ఐపిఎస్ కేడర్ వ్యక్తి కులం పేరుతో ఉన్నతాధికారులు పెట్టే అవమానాలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారు. అతని భార్య ఓ ఐఏఎస్ అధికారి. ఆ సమయంలో ఆమె ప్రభుత్వ ప్రతినిధిగా ముఖ్యమంత్రితో పాటు విదేశీ పర్యటనలో ఉన్నారు. తిరిగి వచ్చిన ఆమె భర్త మరణానికి కారణమైన అధికారుల పేర్లు సైతం వెల్లడించారు. మరణించిన అధికారి సూసైడ్ నోట్‌లో కూడా వారి పేర్లు ఉన్నాయి. అయినా వాళ్లమీద ఏవిధమైన చర్యలూ తీసుకోలే దని ఆమె వాపోయారు. ఒక ఉన్నతాధికారి కుటుంబమే కుల వివక్షకి ఇంతలా తల్లడిల్లుతుంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? 'బ్రాహ్మణులని పూజిస్తాం..' అనిపించారు. అక్టోబరు నెల ప్రారంభంలో మధ్యప్రదేశ్‌లో జరిగిన ఓ ఘటన ప్రజా స్వామ్యాన్ని, నాగరిక సమాజాన్ని పరిహాసం చేసేదిగా ఉంది. సోషల్ మీడియాలో వైరల్ అయిన సమాచారం ప్రకారం.. 'ఒబిసి వర్గానికి చెందిన ఓ యువకుడు, ఉన్నతవర్గానికి చెందిన యువకుడి కాళ్లు కడిగి, నెత్తిన జల్లుకున్నాడు. ఆ తరువాత 'బ్రాహ్మణులని అవమానించినందుకు నేను క్షమాపణలు చెబుతున్నా. ఇంకెప్పుడూ ఈ తప్పు జరగదు. ఇకమీద మేమంతా బ్రాహ్మణులని ఈవిధంగానే పూజిస్తాం' అన్నది ఆ వీడియో సారాంశం. ఎంత దిక్కుమాలిన చర్య ఇది! కులం పేరుతో సాటి మనిషిని ఇంతలా అవమానించడం దేనికి సంకేతం? వేరే కులం వారిని ఇష్టపడినందుకు, పెళ్లి చేసుకున్నందుకు కన్నవారే హంతకులుగా మారిపోతున్న ఘటనలు ఎన్నో చూస్తున్నాం. అయితే పై ఘటనలు వీటికి పూర్తిగా భిన్నమైనవి. సమాజంలో వెనుకబడిన వర్గాల వారిని సాటి మనుషులుగా కూడా గుర్తించని భావజాలానికి నిదర్శనం అవి. సదరు వ్యక్తులు ఉన్నత హోదాలో ఉన్నాసరే ఆ సంకుచిత్వం ఏదోవిధంగా బయటపడుతూనే ఉంటోంది. సిజెఐపై దాడి అటువంటిదే. 'దేవుడే నన్ను ఈ పని చేయమన్నా'డు..అని ప్రకటించారు. సుప్రీంకోర్టులో జరిగిన ఘటనలో న్యాయవాది రాకేష్ కిషోర్, సిజెఐ గవారుపై బూటు విసిరే ప్రయత్నం చేస్తూ 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే భారతదేశం సహించదు' అన్నారు. ఇంకా 'దేవుడే నన్ను ఈ పని చేయమన్నాడ'ని ప్రకటించారు. ఇంత అక్కసు వెళ్లగక్కడం వెనుక సిజెఐ సామాజిక నేపథ్యం కూడా ఒక కారణమేనని విశ్లేషణలు వచ్చాయి. పదవి చేపట్టిన నాటినుండి గవారు పలు సందర్భాల్లో 'ఇది భారతదేశం.. బుల్డోజర్ న్యాయం ద్వారా కాకుండా, రాజ్యాంగం ప్రకారం చట్టపరమైన పాలన ఇక్కడ జరగాలి' అని ఉద్ఘాటించారు. దేశంలో రాజ్యాంగ అమలుని సహించని మనువాదకులకి ఇది మింగుడుపడని చర్య. ఇటీవల రాయ్ బరేలీలో జరిగిన ఓ దుర్ఘటన కూడా కుల వివక్షని ఎత్తిచూపుతోంది. దొంగతనం చేయకుండనే, చేస్తాడేమోనన్న నెపంతో షెడ్యూల్ కులానికి చెందిన ఓ యువకుడిని అగ్రవర్ణానికి చెందిన ఓ గుంపు కొట్టి చంపింది. అక్కడ ఇంకా దొంగతనం జరగలేదు. చేస్తాడేమో అన్న అనుమానం ఆ దారుణానికి ఒడిగట్టేలా చేసింది. అంతటి లోకువకు కారణం అతడి కులం. గతంలో ఈ తరహా ఘటనలు ఎన్నో జరిగాయి. ఈ సంకుచితత్వం ఇప్పుడు మనువాదుల ఏలుబడిలో మరింతగా విరుచుకు పడుతోంది. అయితే, ఇది భారతదేశం. మనువాద రాజ్యం కాదు. దేశం ప్రగతి పథంలో నడవాలి అంటే మనం నడవాల్సింది ముందుకు. వెనుకకు కాదు.

# భారత శిక్షాస్మృతి సృష్టి కర్త

లార్డ్ మెకాలే ... ఈ పేరు వినగానే వెంటనే స్ఫురణకు వచ్చేది భారత దేశంలో ఆంగ్ల విద్యకు పునాది వేసిన వ్యక్తి. కానీ చాలా మందికి తెలియని విషయం... మెకాలే భారత శిక్షా స్మృతి (ఇండియన్ పీనల్ కోడ్ 1860) సృష్టికర్త అని. ఆయన లా కమిషన్ ఛైర్మన్ గా నేటికీ చెక్కుచెదరని మూల రూపం గల ఐ పి సి చిత్తు ప్రతి తయారు చేయబడిందని. 19వ శతాబ్దపు కవి, చరిత్రకారుడు, రాజనీతివేత్త, లార్డ్ మెకాలే (థామస్ బాబింగ్టన్ మెకాలే, ఫస్ట్ బేరన్ మెకాలే పి.సి. (1800 అక్టోబరు 25 .. 1859 డిసెంబర్ 28) జయంతి సందర్భంగా, ఇండియన్ పీనల్ కోడ్ పూర్వా పరాలను తెలుసుకుందాం. 1830కి ముందు, భారతదేశంలో, 'ది ఇంగ్లీష్ క్రిమినల్ లా', అనేక చట్ట సవరణలతో, నాటి ప్రెసిడెన్సీ టౌన్లు.. బొంబాయి, కలకత్తా, మద్రాసులలో అమలు జరిగేది. లార్డ్ మెకాలే, నాటి "ఫ్రెంచి పీనల్ కోడ్", "లివింగ్‌స్టోన్స్ కోడ్ ఆఫ్ లూసియానా" అనే రెండు ప్రామాణిక గ్రంథాలను ఆదర్శంగా తీసుకుని, ఇండియన్ పీనల్ కోడ్ 'చిత్తుప్రతి'ని తయారు చేసాడు. భారతీయుల ప్రామాణిక గ్రంథాలైన మనుస్మృతి ని, యాజ్ఞవల్క్య స్మృతిని, నాటి వైదిక పండితుల సలహా, సహాయం కూడా తీసుకున్నాడు. శిక్షల విషయంలో, ఆ నాటి పెద్దలు, పండితులు, రాజులు అభిప్రాయాలను కూడా లెక్కలోకి తీసుకున్నాడు. లార్డ్ మెకాలే మహా మేధావి అయినా, తన అభిప్రాయాల కంటే, నాటి భారత దేశ మత, సాంఘిక, సామాజిక వ్యవస్థలకు, ఆచార వ్యవహారాలకు విలువ ఇచ్చి, వారి అభిప్రాయాలను గౌరవించి, తన మేధస్సుతో 'ఇండియన్ పీనల్ కోడ్' చిత్తుప్రతి తయారు చేశాడు. ఇండియన్ పీనల్ కోడ్ 1837 లోనే నాటి గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా ఇన్ – కౌన్సిల్ కి నివేదించినా, 1860 సంవత్సరం వరకూ అది వెలుగు చూడలేదు. లార్డ్ మెకాలే తయారుచేసిన 'చిత్తుప్రతి' ని, నాటి ఛీఫ్ జస్టిస్ సర్ బార్నెస్ పీకాక్, కలకతా సుప్రీమ్ కోర్టు న్యాయాధిపతి (ఇతను నాటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు కూడా) సునిశితంగా, సుదీర్ఘంగా, పరిశీ లించి, పరీక్షించాడు. అయన సుదీర్ఘ పరిశీలన తర్వాత ఇండియన్ పీనల్ కోడ్ 1860 అక్టోబరు 6 నాడు చట్టసభ ఆమోదం పొందింది. ఇండియన్ పీనల్ కోడ్ మూలాలు 1860 నాటి ఆంగ్లేయుల వలస పాలనలో (బ్రిటిష్ ఇండియా) ఉన్నాయి. 1860 నాటి బ్రిటిష్ ఇండియా చేసిన 45వ చట్టం ద్వారా ఇండియన్ పీనల్ కోడ్ అమలులోకి వచ్చింది. మొట్టమొదటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తుప్రతి 1860 లో, మొదటి లా కమిషన్ అజమా యిషిలో జరిగింది. మొదటి లా కమిషన్ ఛైర్మన్ లార్డ్ మెకాలే (థామస్ బాబింగ్టన్ మెకాలే). మొదటి ఇండియన్ పీనల్ కోడ్ 1862 సంవత్సరంలో, అమలులోకి వచ్చింది. నాటినుంచి ప్రపంచం లోను, భారతీయ సమాజాల లోను, విద్యాపరంగా, వైజ్ఞానికంగా, అనేక రంగాలలో,అనేక రకాలుగా జరిగిన సమస్తమైన మార్పుల ప్రాతిపదికగా భారతీయ శిక్షాస్మృతి అనేకమైన మార్పులు, చేర్పులకు గురి అవుతూ, నేటి రూపాన్ని పొందింది. అందుకు గృహ హింస సెక్షన్ 498–ఎ ఒక ఉదాహరణగా తీసుకో వచ్చు. మన భారతీయ శిక్షాస్మృతిలో 511 సెక్షన్లు ఉన్నాయి. వరకట్నం చట్టాలు మరో ఉదాహరణ. వరకట్న సమస్య, ఐరోపా, అమెరికా దేశాలలో లేదు కాబట్టి, వరకట్న చట్టాలు, శిక్షలు వారి శిక్షాస్మృతిలో లేవు. పాకిస్తాన్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత, ఇండియన్ పీనల్ కోడ్ ను యధాతథంగా పాకిస్తాన్ తన దేశంలో అమలు చేసింది. దాని పేరు "పాకిస్తాన్ పీనల్ కోడ్" (పి.పి.సి). బంగ్లాదేశ్ కూడా "బంగ్లాదేస్ పీనల్ కోడ్" పేరుతో అమలు చేసింది. బ్రిటిష్ వలస దేశాలైన, మియన్మార్ (నాటి బర్మా), శ్రీలంక (నాటి సిలోన్), మలేసియా, సింగపూర్, బ్రూనీ దేశాలు కూడా ఇండియన్ పీనల్ కోడ్ ను యధాతథంగా అమలు చేస్తున్నాయి. ఇండియన్ పీనల్ కోడ్ జమ్ము కాశ్మీర్లో కూడా అమలులో ఉంది. కానీ, ఈ రాష్ట్రంలో ఇండియన్ పీనల్ కోడ్ అనరు. "రన్‌బీర్ పీనల్ కోడ్" (ఆర్.పి.సి) అని పిలుస్తారు. ఇండియన్ పీనల్ కోడ్ సృష్టికర్త లార్డ్ మెకాలే, 1859 డిసెంబరు 28 న, తన 59వ ఏట, మరణించిన క్రమంలో తన కృషి సాకారమై , చట్టమై, అమలు జరగటం చూడనే లేదు. నాటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తుప్రతి, మూల రూపం, నేటికీ చెక్కు చెదరలేదు. దీనిమీద కొన్ని విమర్శలు ఉన్నప్పటికీ, ఈ నాటికీ, న్యాయశాస్త్రంలో, దీనికి తిరుగు లేదు. 165 ఏళ్లల్లో మార్పులు ఎన్ని వచ్చినా, శిక్షాస్మృతి చెక్కు చెదరకుండా ఉన్నది అంటే, మెకాలే దూరదృష్టి అమోఘం. మేధస్సు అద్భుతం. ఆయన కృషి అనితర సాధ్యం.

# కల్వకుర్తిలో ఉధృతం అవుతున్న బిసి జేఏసి ఉద్యమం







**10 రోజులుగా నిత్యం వివిధ నిరసన కార్యక్రమాలు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలో పది రోజులుగా గ్రామాల్లో బిసి ఉద్యమం వివిధ నిరసన ల ద్వారా ఉధృతం కావడం జరుగుతుంది పార్టీ కండువాలు పక్కన పెట్టి జేఏసి కండువాలు ధరించు పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్న లీడర్స్ ఉర్కొండ మండలం బీఆర్ స్ నేత మేకల శ్రీనివాస్ పార్టీ పదవికి రాజీనామా చేసి కల్వకుర్తి బిసి ఉద్యమం మనందరికీ ఆదర్శం అంటూ రాష్ట్ర నేతల కితాబు42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం,9 వ షెడ్యూల్ లో బిసి రిజర్వేషన్లు చేర్చాలన్న లక్ష్యంతో కల్వకుర్తి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాల నాయకులు, పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు హైదరాబాద్ చౌరస్తా నుండి మహబూబ్ నగర్ చౌరస్తా కు బారీ ర్యాలీగా వచ్చి అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ బిసి బంద్ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బీసీ ఉద్యమానికి మద్దతు పలికారు.గత 10 రోజులుగా వినుత్న రీతిలో వివిధ కార్యక్రమాలను నిరంతరంగంగా కొనసాగిస్తూ కల్వకుర్తి బీసీ జేఏసి నేతలు బిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నారు.16 న బిసి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహించారు 17 న బారీ బైక్ ర్యాలీ సాగింది18 న తెలంగాణ బిసి బంద్ గ్రాండ్ సక్సెస్19 న నల్ల కండువాతో భారీ ర్యాలీ20 న దీపావళి సందర్భంగా దీపాలు వెలిగించుట 21 న కోలెరేకోలే కొట్టంకోలే కార్యక్రమం 22 న తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. 23 న రోజ్ ఫ్లవర్స్ పంచి బస్టాండ్ లో వ్యాపారస్తులతో పబ్లిక్ సపోర్ట్ తీసుకున్నారు. 24 న ఆర్డీవో కి వినతిపత్రం అందజేశారు. 25 న హైదరాబాద్ చౌరస్తా నుండి మహబూబ్ నగర్ చౌరస్తా వరకు బారీ ర్యాలీఅంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈవిధంగా కల్వకుర్తి బిసి జేఏసీ ఆద్వర్యంలో బిసి ఉద్యమ చైతన్యంరాష్ట్రంలోనే ఆదర్శంగా ఉన్నాయనిరాష్ట్ర బిసి జేఏసి నేతలు ఆర్ కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడు ప్రశంసలు కురిపించారు. బాలాజీ సింగ్,ఆనంద్ కుమార్, రాజేందర్, సదానందం గౌడ్ , గోపాల్, విజయ్ గౌడు , రుక్కుల్ గౌడ్,కృష్ణ గౌడ్,చందు , భానుచందర్, సురేష్,బాబీ దేవ్,గణేష్, రామకృష్ణ రమేష్ బాబు, సుధాకర్, సురేందర్ గౌడ్ , సోమాజీ మొదలగువారు బిసి జేఏసి కార్యక్రమాలను ఒక కోఆర్డినేషన్ తో ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు.

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కల్వకుర్తి హైదరాబాద్ చౌరస్తా నుండి మహబూబ్ నగర్ చౌరస్తా వరకు చట్టసభల్లో బీసీలకు న్యాయబద్ధంగా 42% శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని కల్వకుర్తి మహబూబ్ నగర్ చౌరస్తాలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని బీసీ జేఏసీ కల్వకుర్తి ఆధ్వర్యంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సబ్ ప్లాన్ తాలూకా అధ్యక్షుడు మేకల రాజేందర్, జేఏసీ నాయకులు సదానందం గౌడ్, దారమోని గణేష్,సురేష్, బిసి సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్

**ఎఫ్ పీ ఓ ల మీటింగ్ లో పాల్గొన్న కొప్పునూరు సొసైటీ సిబ్బంది**



**అగ్నిధార చిన్నంబావి మండలం.** కొప్పునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ సిబ్బంది మరియు డైరెక్టర్లు హైదరాబాద్ రాష్ట్ర సహకార సంఘం భవనం నందు వనపర్తి జిల్లా డి సి వో, ఎఫ్ పి ఓ లకు ఎంపికైన సొసైటీల చైర్మన్ లు, సీఈవోలు, డైరెక్టర్లు సిబ్బంది ఈ మీటింగ్ కు హాజరై రాష్ట్ర సహకార సంఘం ఎఫ్ పీ ఓ లను రైతుల సహకారంతో సభ్యత్వాలు చేయించి మీ ప్రాంతంలో రైతులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు భవిష్యత్తులో చేపట్టాలని ఇందుకు సంబంధించిన నిధులు 50% రైతులు పెట్టుబడి పెడితే మిగిలిన 50 శాతం కేంద్ర ప్రభుత్వం ఎఫ్ పీ ఓ అకౌంట్లో జమ చేయడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమాలకు సంబంధించి మీ సొసైటీల పరిధిలో ఉన్నటువంటి రైతులకు అవగాహన కలిగించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి డి సి ఓ రాణి, కొప్పునూరు సీఈఓ నాగరాజు, డైరెక్టర్లు దేగ శేఖర్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ సిబ్బంది రవితేజ, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన ముప్పు

**హైదరాబాద్ :** కర్నూలు బస్సు ప్రమాదం మరువక ముందే.. వరుసగా చోటుచేసుకుంటున్న ప్రమాదాలు హడలెత్తిస్తున్నాయి.. తాజాగా.. మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్ ప్రమాదం ఒక్కసారిగా షాక్ కు గురిచేసింది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై పై ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. బస్సులో 15 మంది ప్రయాణికులు న్నారు. పలువురు ప్రయాణికులకు గాయాలు కాగా.. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. న్యూగో ఎలక్ట్రిక్ బస్సు మియాపూర్ నుంచి గుంటూరు వెళుతుండగా.. ఈ ఘటన జరిగింది. పెద్ద అంబర్‌పేట్ దగ్గర బోల్తాపడిన న్యూగో ఎలక్ట్రిక్ బస్సు బోల్తపడింది.. ఓఆర్ఆర్ పెద్ద అంబర్ పెట్ దిగుతున్న సమయం కో రైలింగ్ కి బస్సు తాకడం వల్ల ప్రమాదం జరిగిందని.. రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు.

# బీసీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు నిలబెట్టుకోవాలి

**మాజీ ఎమ్మెల్సీ కపిల వాయి దిలీప్ కుమార్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సామాజిక తెలంగాణ దేయంగా దక్షిణ తెలంగాణ యాత్ర లో భాగంగా ఆర్ఎల్డి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ కపిల వైద్యం కుమార్ రథయాత్ర కల్వకుర్తి పట్టణం మహబూబ్ నగర్ చౌరస్తా లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మాట్లాడడం జరిగింది.వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సామాజిక తెలంగాణ ధ్యేయంగా ఎస్సీ ఎస్టీ బీసీలు అందరికీ న్యాయం జరగాలని, ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని కోరడం జరిగింది,అదే విధంగా రాబోయే కాలంలో బీఫాంలో అడిగే స్థితి నుండి బీఫాంలో ఇచ్చే స్థితికి రావాలని ఆర్ఎల్డి పార్టీ కచ్చితంగా సామాజిక న్యాయం పాటిస్తూ టికెట్లు ఇస్తుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు రాజేందర్, కనుగుల జంగయ్య సదానందం గౌడ్, గోపాల్, రమేష్ బాబు, శ్రీనివాసులు, శేఖర్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# బంజారాల ఆరాధ్య దైవం తుల్జా భవాని

**విగ్రహా ప్రతిష్టాపనలో పాల్గొని అమ్మవారిని ప్రత్యేక పూజలు**

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** బంజారాల ఆరాధ్య దైవం తుల్జా భవాని మాత అని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మించిన తుల్జా భవాని ఆలయంలో తుల్జామాత విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుల్జా భవాని అమ్మవారి ఆశీర్వాదంతో తండా ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో, పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు భిక్య నాయక్,మాజీ ఉప సర్పంచ్ పాండు నాయక్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైజింగ్ తెలంగాణ'లో భాగస్వామ్యం అవ్వండి

**పెట్టుబడులతో రాష్ట్ర పురోగతిలో పాలు పంచుకోండి**

**ఇండియన్' సీఈవోలకు మంత్రి శ్రీధర్ బాబు పిలుపు**

**ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ప్రత్యేక భేటీ**



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** రైజింగ్ తెలంగాణ' లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలని ఆస్ట్రేలియా లోని పలు కంపెనీల 'ఇండియన్' సీఈవోలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. పెట్టుబడులు పెట్టి రాష్ట్ర పురోగతిలో పాలు పంచుకోవాలని కోరారు. ఆ దేశ పర్యటనలో భాగంగా శనివారం సిడ్నీలో 'ది సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా ఇండియా రిలేషన్స్' ఆధ్వర్యం లో నిర్వహించిన బిజినెస్ కాంక్లేవ్ లో వారితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో "తెలంగాణ" ముందు వరుసలో ఉందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. తక్కువ సమయంలో పటిష్ఠమైన ఆర్థిక వ్యవస్థ, స్థిరమైన పాలన, సమర్థవంతమైన నాయకత్వం కారణంగా రాష్ట్రం అంతర్జాతీయ పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన గమ్యస్థానంగా మారిందన్నారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి అనుకూలించే అంశాలు, పెట్టుబడి అవకాశాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రగతిశీల విధానాలు, ఎకోసిస్టం, సింగిల్ విండో అనుమతుల వ్యవస్థ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా 'ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్' ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకుంటున్న చొరవను వివరించారు. ఏఐ, డేటా అనలిటిక్స్, మెషిన్ లెర్నింగ్, గేమింగ్, యానిమేషన్, వీఎఫ్ఎక్స్, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్, డిఫెన్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఈవీల తయారీ తదితర రంగాల్లో తెలంగాణ లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 'ది సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా ఇండియా రిలేషన్స్' ఛైర్ పర్సన్ స్వాతి దవే, 'ఆస్ట్రేలియా ఇండియా' బిజినెస్ కౌన్సిల్ నేషనల్ అసోసియేట్ ఛైర్మన్ ఇర్ఫాన్ మాలిక్, ఈటీపీఎల్ డైరెక్టర్ సౌరవ్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ కు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు ప్రచారం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**హైదరాబాదులోని జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నీ భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయనకు మద్దతుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి ప్రచారం లో పాల్గొన్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శతాబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సింగల్ విండో డైరెక్టర్ కొప్పు జగన్ గౌడ్ ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రవి గౌడ్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ కు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు ప్రచారం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**హైదరాబాదులోని జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నీ భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయనకు మద్దతుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గూడూరి భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావ సేవలకు చిరస్థాయి గుర్తింపు

**కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** విధి నిర్వహణలో ప్రదర్శించే అంకితభావం సమాజంలో చిరస్థాయిలో కీర్తింప బడుతాయని. కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా అన్నారు ఉద్యోగ విరమణ అనంతరం లభించే విశ్రాంత సమయం తమ అనుభవాన్ని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని వారు అన్నారు ఆమనగల్లు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీ ఎచ్ ఈ ఓ అధికారి రవికుమార్ శనివారం పదవి విరమణ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలువురు అధికారులు. ఆమనగల్ డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ మైమున.సన్మాన కార్యక్రమానికి హాజరైన ఎంపీ ఎచ్ ఈ ఓ రవికుమార్ ని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎంపీఎచ్ ఈ ఓ రవికుమార్ అధికారి చేసిన సేవలను ప్రశంసించారు.

## గోదావరిఖనిప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ వార్షికోత్సవ వేడుకలు.



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** శనివారం నాడు ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ వార్షికోత్సవం కార్యక్రమానికి శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు యూనివర్సిటీ పీ జీ కళాశాల ప్రిన్సిపల్ డా మనోహర్ ముఖ్య అతిథిగా విచ్చేసి వాలంటీర్లు ఉద్దేశించి మాట్లాడుతూ ... ప్రతి విద్యార్థి తన కళాశాల జీవితాన్ని జీవితాంతం గుర్తు చేసుకునే విధంగా కొనసాగించాలని, ప్రతి విద్యార్థి తనకంటూ ఒక విశిష్టమైన అభిరుచిని పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థి తన వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ప్రతి వాలంటీర్ కి వ్యక్తిత్వం, క్రమశిక్షణ మరియు పోకడ ఎంతో అవసరం అన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థులు నాయకత్వ లక్షణాలుఅలవరుచుకోవాలన్నారు. సభాధక్షులు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝామాట్లాడుతూ...విద్యార్థులు తమ జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గట్టి పునాది వేస్తుందని. కళాశాలలో ఉన్న ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి , లైబ్రరీ, గేమ్స్ స్పోర్ట్స్, కల్చరల్ మరియు లిటరరీ మొదలగు కో – కరీక్యులర్ సౌకర్యాలను ఉపయోగించుకొని తగిన వేదికను రూపొందించుకోవాలన్నారు. వాలంటీర్లు వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్, స్పెషల్ క్యాంప్ వంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాల్లో పాల్గొని అవకాశాలను అంది పుచ్చుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. వార్షికోత్సవ కార్యక్రమం లో భాగంగా వాలంటీర్లు డాన్స్, స్కిట్ మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లాఎన్ ఎస్ ఎస్ నోడల్ ఆఫీసర్ డా. ప్రసాద్ బాబు, బాలికల జూనియర్ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ శంకర్ పటేల్ . ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. డి కిరణ్మయి, సాంబశివ రావు. డా. ఎం నరేష్ డా. జీ సుబ్బారావు, డా. పీ. శంకరయ్య, లెఫ్టినెంట్ తిరుపతి,డా.శారద, డా. రామకృష్ణ,డా.అజయ్ కుమార్,ఆంజనేయులు,కిరణ్ కుమార్,సతీష్ కుమార్, శ్రీదేవి,సమత, స్రవంతి, ఉషారాణి,శ్రీలత, జలజా అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎస్పీ ఆదేశాల మేరకు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి పట్టణంలోని నాగర్ కర్నూల్ ఎస్పీ రఘునాథ్ వైభవ్ గైక్వాడ్ ఆదేశాల మేరకు కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో అమరవీరుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి సిఐ నాగార్జున కల్వకుర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో ప్రతిరోజు జరిగే సేవల గురించి, పోలీసుల విధుల గురించి, సీసీటీవీ,100 డయల్, ఉమెన్ సేఫ్టీ, చట్టాలపై అవగాహన, పోలీస్ వైర్లెస్ కమ్యూనికేషన్, షి టీమ్స్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై మాధవరెడ్డి, రాజశేఖర్, ఏఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య మరియు పోలీస్ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు, 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు రాజ్యాంగ హక్కులు కల్పించాలి




**ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక జాతీయ కమిటీ చైర్మన్ జే బి రాజు, వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్**

**అగ్నిధార న్యూస్ ,(హైదరాబాద్):** ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు ఎస్టీలతో సమానంగా రాజ్యాంగ హక్కులు కల్పించాలని ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక జాతీయ కమిటీ చైర్మన్ జే బి రాజు, వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని గాజుల రామారంలో ఏజెన్సీ షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోద రమేష్ అధ్యక్షతన ఏజెన్సీ షెడ్యూల్డ్ కులాల రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జేఏసీ జాతీయ కమిటీ చైర్మన్ డాక్టర్ జె బి రాజు, జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ లు పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో స్వాసంత్ర్యానికి పూర్వం నుండి నివసిస్తున్న షెడ్యూల్ కులాల ప్రజలకు పుట్టిన భూమిపై హక్కులు లేక , రాజకీయ రిజర్వేషన్ లేక, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన సౌలభ్యం కోసం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో సగం భూభాగం వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాలకు రాజ్యాంగపరమైన హక్కులు విద్యా,ఉద్యోగ,ఉపాధి రాజకీయపరమైన రిజర్వేషన్లు ,నివాసం ఉంటున్న ఇంటిపై, సాగు భూములకు హక్కులు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో అన్యాయం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతం పేరుతో ఎస్సీ కులాలకు జరుగుతున్న అన్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అంచెలంచెలుగా ఉద్యమం నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల కంటే అత్యధికంగా అభివృద్ధిలో వెనుకబడ్డది ఎస్సీ కులాలేననిఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి ఎస్సీ కులాలంతా ఐక్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు అతి .అతి త్వరలోనే రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకపోవడానికి సమయం అవుతున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ జహంగీర్ హుస్సేన్ ,రాష్ట్ర కన్వీనర్ మార్షల్ దుర్గం నగేష్,కన్వీనర్ అవిలయ్య, బాలరాజు,గౌడ ఐలయ్య,డాక్టర్ ఏ జేమ్స్,డాక్టర్ భూదాల అమర్నాథ్ ,సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్,సుశీల కుమారి ,బహుజన కళాకారుడు శంకర్,ఆర్ఎం రాజు, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మెగా జాబ్ మేళా

**బెల్లంపల్లి మెగా జాబ్ మేళాను సింగరేణి కుటుంబసభ్యులు సద్వినియోగ పరచుకోండి.**

**-ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** బెల్లంపల్లిలోని ఏఎంసీ క్రీడా మైదానంలో శనివారం ఉదయం బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ నోబుల్ ఎంపవర్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మెగా జాబ్ మేళా-2025ను 26 అక్టోబర్ ఆదివారం రోజున సింగరేణి కుటుంబసభ్యులు సద్వినియోగపరచుకోవాలని ఐఎన్టీయూసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ పిలుపు నిచ్చారు. ఆర్జీ3 ఓసి1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్ నందు గేట్ మీటింగ్ ద్వారా మాట్లాడుతూ.... ఈ జాబ్ మేళాకు మందమర్రి, బెల్లంపల్లి మరియు పరిసర ప్రాంతాల నుండి సుమారు 7,000 మంది నిరుద్యోగ యువత హాజరు అవుతున్నారని ఈకార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు జనరల్ మేనేజర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగినట్లు తెలుపుతూ, ఈ జాబ్ మేళాలో దాదాపు 70 ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ రంగాలలోని యామకాలు చేపట్టనున్నాయని,ముఖ్యంగా మ్యానుఫ్యాక్చరింగ్, రిటైల్, ఐటి, నాన్-ఐటి, డిజిటల్ మార్కెటింగ్ మరియు సర్వీస్ సెంటర్ రంగాలకు చెందిన సంస్థలు పాల్గొని, సాధ్యమైనంతవరకు అదేరోజు నియామక పత్రాలు అందేలా ప్రణాళికలురూపొందించబడుతున్నాయని తెలిపారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాకుండా, యువతకు ఉపాధిఅవకాశాలు కల్పించడంలో సింగరేణి సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ చొరువతో, వారి ఆదేశాల మేరకు, స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి సహకారంతో ఈ మెగా జాబ్ మేళా నిర్వహించబడుతోందని తెలిపారు. ఈ వేదిక ద్వారా యువత సుదూర ప్రాంతాలకు వెళ్లకుండానేతమస్వస్థలంలోనే వివిధ రంగాల ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు పొందే అవకాశం సింగరేణి కుటుంబ సభ్యులువినియోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి గని ఫిట్ కార్యదర్శి డి టి రావు, నాయకులు చంద్రయ్య, సారయ్య, చంద్రమౌళి, ముక్తిశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు పుట్టినిల్లు వనపర్తి - శంకర్ గౌడ్

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి కళాకారులకు పుట్టినిల్లు అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. శనివారం సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ప్రపంచ కళాకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ అనాదిగా కళలను కళాకారులను సముచిత రీతిలో ఆదరించి గౌరవించిన సంప్రదాయం వనపర్తి జిల్లాలో ఉందని ఆ వారసత్వాన్ని ఇప్పటికీ కొనసాగిస్తున్నందుకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు. వివిధ రంగాలలో ప్రతిభ గల కళాకారులను రానున్న కాలంలో ఒక వేదికపైకి తీసుకు వస్తామని వారిని ఇప్పటి తరానికి పరిచయం చేసే కార్యక్రమాన్ని చేపడతామని శంకర్ గౌడ్ వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులైన వల్లభాపురం శ్రీనివాస్,గుడిసె శివలింగం, చీర్ల నాగేంద్రం సాగర్,ఉండేకోటి కృష్ణయ్య,మీసాల రాము,దప్పు సువర్ణ,మల్లెపు రాధ,నందిమల్ల నాగరాజు,మొగిలి రామక్రిష్ణ తదితరులను శాలువా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో ఆర్డిఎస్ సంస్థ నిర్వాహకులు చిన్నమ్మ థామస్,బైరోజు చంద్ర శేఖర్,సత్తార్,గంధం నాగరాజు,



బండారు శ్రీనివాస్,దప్పు స్వామి,శాంతన్న,వెంకటస్వామి, విష్ణువర్ధన్ గౌడ్,శ్రీలక్ష్మీ కవిత,కల్పన బాలేమయ్య,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ కు మద్దతుగా ఎమ్మెల్యే కసి రెడ్డి ప్రచారం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం అభివృద్ధికి మలుపు అవుతుందని. ప్రజలు కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపికి బీ టీమ్ గా టిఆర్ఎస్ పని చేస్తుందని వివరిస్తూ ఎమ్మెల్యే ప్రచారానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది అంటున్న ఓటర్లు కాంగ్రెస్ కు ఓటు వేసి నవీన్ యాదవ్ నీ బారీ మెజార్టీ తో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గుమ్మ కొండా రాములు,రషీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో దివంగత ఇంజనీర్ కిరీటి జయంతి వేడుకలు



**అగ్నిధార గోదావరిఖని టౌన్ అక్టోబర్: 25** ఎన్టిపిపి దివంగత సూపరింటెండెంట్ ఇంజనీర్ బి. కిరీటి జయంతి వేడుకలను సిసిసిలో గల సాయి అనాథ వృద్ధాశ్రమంలో ఎన్టిపిపి అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి ఎన్టిపిపి జిఎం ఎం. నరసింహ రావు పాల్గొని కేకు కట్ చేసి అనంతరం ఎన్టిపిపి ఈడి శ్రీ సిహెచ్. చిరంజీవి మాట్లాడుతూ కిరీటి భౌతికంగా మన మధ్యన లేకున్నా, ఇలాంటి సహాయ కార్యక్రమాలలో మన వెంటే ఉంటారన్నారు. కిరీటి జయంతి సందర్భంగా ప్లాంట్ అధికారుల సహకారంతో శనివారం రోజున వృద్ధాశ్రమంలో అనాథులకు పండ్లు అలాగే చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని స్వెటర్లు (ఉన్ని దుస్తులు) క్యాప్ లను పంపిణి చేశారుఅనంతరం అధికారులు దివంగత ఇంజనీర్ కిరీటి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈడి ఎన్టిపిపి సిహెచ్ చిరంజీవి జిఎం ఎన్టిపిపి ఎం నరసింహారావు ఏ జీఎం. (పిసిఎస్) చీఫ్(ఓ ఎం) మదన్మోహన్ డీజీ ఎం(ఈ ఎం) డి పంతులా డీ జీ ఎం(ఓఎం) పి వీర బ్రహ్మం (ఎస్ ఓ టు)ఈడి కే వెంకటయ్య డిప్యూటి సూపరింటెండెంట్ ఇంజనీర్ రాకేశ్ ఇంజనీర్లు ఖయ్యుం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి

**- డిప్యూటీ కమిషనర్ కార్మికుల పట్ల దురుసు ప్రవర్తన మార్చుకోకుంటే తీవ్ర పరిణమాలు తప్పవు**

**- ర్యాగ్ పిక్కర్స్ కు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి**

**- రామగుండం నగర పాలక సంస్థకు నూతన కమీషనర్ ను నియమించే అర్హత లేదా?**

**- అధికారపార్టీకి అనుకూలంగా ఉండే కమీషనర్ కాదు ప్రజలకు పనిచేసే కమీషనర్ కావాలి**



**అగ్నిధార గోదావరిఖని// టౌన్ అక్టోబర్: 25** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని డివిజన్ లలో పని చేస్తున్న ర్యాగ్ పిక్కర్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారిని ఔట్ సోర్సింగ్ క్రింద తీసుకోవాలని, డిప్యూటీ కమీషనర్ తమ ప్రవర్తన మార్చుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ హెచ్చరించారు. అనంతరం అయన మాట్లాడుతూ ర్యాగ్ పిక్కర్స్ వారికి చట్ట బద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, వారికి సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని రామగుండం నగర పాలక సంస్థ లో గత 24 సంవత్సరాలు గా డివిజన్ లలో ఇంటింటి కి చెత్త సేకరణ పేరుతో ర్యాగ్ పిక్కర్ లు గా చాలీ చాలని జీతాలతో దుర్భర జీవితాలు గడుపుతూ పని చేస్తున్నారని, వీరిని నగర పాలక సంస్థలో అధికారులు కనీసం మనుషుల లాగా కూడా చూడటం లేదని, ఇక డిప్యూటీ కమిషనర్ శానిటేషన్ ఇంచార్జిగా ఉంటూ తన పెత్తనం కొనసాగిస్తూ కార్మికుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మానసిక వేదనకు గురి చేస్తూ రాక్షసానందం పొందుతూ కార్మికుల శ్రమ దోపిడికి గురిచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇకపోతే ర్యాగ్ పిక్కర్స్ కార్మికులను అవుట్ సోర్సింగ్ కార్మికులుగా తీసుకోవాల్సింది పోయి వారి పట్ల వివక్ష చూపుతూ నిర్లక్ష్యం చేస్తూ రామగుండం నగర పాలక సంస్థ అధికారులు స్థానిక ఎమ్మెల్యే కాలం గడుపుతున్నారని ఆయన విమర్శించారు. ఇక కొంత మంది అధికారులైతె దళారుల తో కుమ్మక్కై సానిటేషన్ లోని వివిధ విభాగాల లోని ఉద్యోగాలను (ఉదాహరణకు డ్రైవర్స్ వార్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలను) బైటి వారికి సుమారు 8 లక్షల నుండి 9 లక్షల వరకు అమ్ము కొవడం జరుగుతుందని వీటి పై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ర్యాగ్ పిక్కర్స్ కార్మికులను వివిధ డివిజన్ లకు మార్చకుండా యధావిధిగా అవే డివిజన్ లలో ఉంచాలని, వారికి కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. డిప్యూటీ కమిషనర్ ఇప్పటికైన తన తీరు మహిళా కార్మికుల పట్ల అసభ్యకరంగా మాట్లాడటం మార్చుకోకుంటే సస్పెండ్ అయ్యేంత వరకు పోరాడుతామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ వాహనాన్ని డిప్యూటీ కమిషనర్ తమ స్వంత పనులకు వాడుకుంటూ సైట్ల మీదకు వచ్చినప్పుడు తన క్రింది సిబ్బందిని నాన రకాలుగా తమ సొంత అవసరాలకు వస్తువులు తెచ్చియ్యాలని హుకుం జారిచేయడం అలవాటుగా మార్చుకున్నారని ఇలాంటి పద్ధతులు మానుకోవాలని హితువు పలికారు. ఇక రామగుండం నగర పాలక సంస్థకు కమిషనర్ ను నియమించే అర్హత నగర పాలక సంస్థకు లేదా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నెండ్లు ఇంచార్జీ పాలన లో ఒకే అధికారిని కొనసాగిస్తారని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పుడున్న అధికారులు కేవలం అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు తప్ప ప్రజలకు పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. త్వరలో రామగుండం నగర పాలక సంస్థలో జరుగుతున్న అవినీతి అక్రమాల పై నగర పాలక సంస్థ కార్యాలయాన్ని ప్రజల పక్షాన స్తంభింప చేస్తామని దినేష్ హెచ్చరించారు.

# ఎమ్మెల్యే మేఘారెడ్డి చేత గంగవరంకు ఘనసన్మానం




**కవిత్వం ప్రజాప్రతినిధులకు ఇంధనం లాంటిది మేఘారెడ్డి**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సీనియర్ జర్నలిస్టు,కవి గంగవరం రామకృష్ణారెడ్డిని శనివారం ఘనంగా సన్మానించారు.రామకృష్ణారెడ్డి రాసిన "తూడి మేఘమై కురిసె వనపర్తి" అనే కవితను ఫ్రేమ్ రూపంలో అందించగా, ఆ కవితను చదివిన మేఘారెడ్డి రామకృష్ణారెడ్డిని స్వయంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ, "రామకృష్ణారెడ్డి లాంటి నూతన కవులు రాసే కవిత్వాలు కానీ వార్తలు కానీ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు, ప్రతిపక్ష పార్టీలకు, ప్రజాప్రతినిధులకు ఒక ఫ్యూయల్ (ఇంధనం) లా పనిచేస్తాయి" అన్నారు."రామకృష్ణారెడ్డి ఒక ఉపాధ్యాయుడిగా, రిపోర్టర్‌గా, సోషలిస్టుగా తన భావాలను సమాజం ముందుకు తెస్తూ ఉంటాడు. ఈరోజు నా విజయంపై తన అభిప్రాయాన్ని కవిత రూపంలో వ్యక్తం చేయడం నాకు ఆనందంగా ఉంది," అని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై రాయండి" ఆయన అడిగారు,దీనికి ప్రతిగా రామకృష్ణారెడ్డి రాసిన "రేవంతు నువ్వు" అనే కవితను ఫోటో ఫ్రేమ్ రూపంలో చూపించగా, ఎమ్మెల్యేమేఘారెడ్డి ఆ కవితను ప్రశంసించారు."ముఖ్యమంత్రి జీవితాన్ని ప్రతిబింబించే ఈ కవిత వనపర్తి విజయానికి ప్రేరణ. ముఖ్యమంత్రి సమయం దొరికిన వెంటనే ఈ కవితను స్వయంగా బహుకరించేలా చూస్తాను" అని మేఘారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి, జిల్లా కోశాధికారి పవన్ కుమార్,పట్టణ అధ్యక్షులు శేఖర్, ప్రధాన కార్యదర్శి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం




**అగ్నిధార గోదావరిఖని టౌన్ అక్టోబర్:25** పోలీస్ అమర వీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈరోజు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ గురించి, పౌరులు పొందాల్సిన సేవలు, డయల్ 100, షీ టీం, సైబర్ క్రైమ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాల గురించి, రిసెప్షన్, స్టేషన్ రైటర్, వి హెచ్ ఎఫ్ సెట్, టెలికాన్ఫరెన్స్, ఆన్ లైన్ ఎఫ్ఐఆర్, పార్టు మ్యాప్, ఆయుధాలు భద్రపరచు రూమ్, సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్, మైనర్ డ్రైవింగ్ చేయవద్దని, మోటర్ వాహనాల చట్టాల గురించి, వివిధ రకాల బందోబస్తు గురించి, సమాజంలో పోలీసుల పాత్ర, కర్తవ్యాలపై విద్యార్థులకు సమాచారం అందిస్తూ, నేర నివారణలో పోలీసుల పాత్రను వివరించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేరస్తులను ఫింగర్ ప్రింట్ విధానం ద్వారా గుర్తుపట్టే టెక్నాలజీ, ఫ్రెండ్లీ పోలీసింగ్ పై అవగాహన కల్పించారు. ఏదైనా నేరం జరిగినప్పుడు వెంటనే పోలీస్ వారికీ సమాచారం అందుంచాలని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయాలనీ, ఏదైనా సమస్యతో వచ్చే బాధితులకు కార్పొరేట్ స్థాయిలో భరోసా, నమ్మకం కలిగే విధంగా పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి బాధితుల సమస్య తెలుసుకొని వారు చెప్పిన సమస్యను తెలుసుకొని వారిని పై అధికారులను కలిపించడం త్వరితగతికన సమస్య పరిష్కారానికి చట్టపరిధిలో చూడడం జరుగుతుంది అని అదేవిదంగా ఈ కార్యక్రమం వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు ఇంటికి వెళ్లగా తమ తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు, బంధువులకి, చుట్టుపక్కల వారికి ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయాలని పోలీసులు ఎప్పుడు ప్రజల రక్షణ కోసమే ఉన్నారని వారికీ తెలియచేయండి అని సూచించారు. చదువు ఒక్కటే విద్యార్థుల జీవితాలను మారుస్తుందని విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని తెలియజేశారు.



**అగ్నిధార న్యూస్ (సంగారెడ్డి జిల్లా)**జహీరాబాద్ నియోజక వర్గము బీసీ జేఏసీ కమిటీ సమావేశాలు ఘనంగా నిర్వహించి నారు. ఈ మధ్యనే ఏర్పాటు అయిన బీసీ జె ఏ సి కమిటీ సభ్యులకు జె ఏ సి చైర్మన్ ,గౌరవ సభ్యులు సన్మానించారు.ఈ సమావేశంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల మరియు జహీరాబాద్ పట్టణ, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశాన్ని జేఏసీ నాయకులు అధ్యక్షత వహిస్తూ, బీసీ వర్గాల ఐక్యత, హక్కుల సాధన కోసం మరియు ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు.నాయకులు మాట్లాడుతూ ం "బీసీ వర్గాల అభివృద్ధి కోసం ప్రతి గ్రామంలో జేఏసీ కమిటీలను బలోపేతం చేయాలన్నారు. యువత రాజకీయంగా చైతన్య వంతులై, సమాజ పురోగతికి కృషి చేయాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు పాల్గొని బీసీ ఐక్యతకు తమ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు స్థానిక సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతూ తీర్మానం ఆమోదించారు.నియోజకవర్గ ము లోని అన్ని మండలాలకు, జహీరాబాద్ పట్టణ కమిటీ లు ఏర్పాటుకు మండల ఇంచార్జి లను నియమించారు.జహీరాబాద్ పట్టణ ఇంచార్జి లుగా అరుణ్ కుమార్,సంతోష్,వేణు కడిగే, మహేష్ ముదిరాజ్,గంజి మహేష్. ఝూరసంగం మండల ఇంచార్జి లుగా బి. వీరేశం డా.పెద్దగొల్ల నారాయణ, వడ్డే శేఖర్ లుగా,జహీరాబాద్ మండల ఇంచార్జి లుగా విశ్వనాథ్ యాదవ్,చాకలి మోహన్, దండి విట్ఠల్, కోహిర్ మండల ఇంచార్జి లుగా కొండాపురం నర్సిములు, ఖానాపూర్ రాచన్న, దుడేకుల ఇమ్రాన్, మొగుడంపల్లి పల్లి అనురాధ గౌడ్, మఠం విశ్వనాథ్ స్వామి పాండు, జగన్,విట్ఠల్.న్యాలకల్ మండల ఇంఛార్జి లుగా రాజా నర్సింహ,శంకర్ సగర లుగా జహీరాబాద్ తాలూకా బీసీ జె ఏ సి కమిటీ నియమించింది. ఈ కార్యక్రమంలో డా.పెద్దగొల్ల నారాయణ, కొండాపురం నర్సిములు, అనురాధ గౌడ్,విశ్వనాథ్ యాదవ్,దుడేకుల ఇమ్రాన్,శంకర్ సగర,చాకలి మోహన్, నౌబాత్ జగన్,విశ్వనాథ్ స్వామి,మహేష్,అరుణ్ కుమార్,శేఖర్ వడ్డే, జగన్,రాజా నర్సింహ,దండి విట్ఠల్ విట్ఠల్ సంతోష్ వేణు,సాయి కుమార్, గంజి మహేష్ మహేష్ ముదిరాజ్ వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# సెంచరీతో చెలరేగిన రోహిత్ శర్మ




టీమిండియా స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ తన అంతర్జాతీయ క్రికెట్ పునరాగనమంలో సత్తాచాటుతున్నాడు. మొన్న అడిలైడ్‌లో తృటిలో సెంచరీ మిస్ చేసుకున్న హిట్‌మ్యాన్.. ఇప్పుడు సిడ్నీలో మాత్రం ఎటువంటి తప్పిదం చేయలేదు. ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో రోహిత్ శర్మ అద్భుతమైన శతకంతో చెలరేగాడు. కేవలం 105 బంతుల్లోనే 11 ఫోర్లు, 2 సిక్సల సాయంతో తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. రోహిత్‌కు ఇది 33వ వన్డే సెంచరీ కావడం విశేషం. 237 పరుగుల స్వల్ప లక్ష్య చేధనలో ఆసీస్ బౌలర్లకు రోహిత్ చుక్కలు చూపించాడు. తొలుత కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి మొదటి వికెట్‌కు 70 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన రోహిత్.. ఆ తర్వాత మరో సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లితో ?కలిసి జట్టును విజయం దిశగా నడిపిస్తున్నాడు. రోహిత్ సెంచరీ మార్క్‌ను అందుకోగానే సిడ్నీ స్టేడియం దద్దరిల్లిపోయింది. మొత్తంగా 125 బంతులు ఎదుర్కొన్న రోహిత్.. 13 ఫోర్లు, 3 సిక్సలతో 121 పరుగులు చేశాడు. అతడితో పాటు విరాట్ ?కోహ్లి(74 నాటౌట్) హాఫ్ సెంచరీతో మెరిశాడు. వీరిద్దరి సూపర్ ఇన్నింగ్స్‌ల ఫలితంగా లక్ష్యాన్ని భారత్ కేవలం? ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 38.3 ఓవర్లలో చేధించింది.

## పర్యావరణంలో శ్రీ యొక్క పాత్ర గురించి వక్త సందేశం




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో సప్తశక్తి సంఘం మాతృమండలి ఆధ్వర్యంలో ఒక స్ఫూర్తి దాయక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వీరెడ్డి భాగ్య , ముఖ్య వక్తలుగా నిర్మల మాతాజీ మరియు రాజ్యలత హాజరయ్యారు. వారు నారీ శక్తి యొక్క ప్రాధాన్యం కుటుంబం ప్రబోధన్ పర్యావరణంలో స్త్రీ యొక్క పాత్ర వంటి అంశాలపై విలువైన ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు, మాతా జీలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంతంటే..?



దీపావళి తర్వాత క్రమంగా తగ్గుతూ వస్తున్న బంగారం ధరలు ఇవాళ స్వల్పంగా పెరిగాయి. శనివారం ట్రేడింగ్‌లో తులంపై రూ.1,250 పెరిగింది. దీంతో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,620కి చేరింది. అటు 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,150 పెరిగి రూ.1,15,150గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 25, 770కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 15, 300కి చేరుకుంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1.70 లక్షల వద్ద కొనసాగుతోంది.

## 2025 ఏడాదికి రెండు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్న ఎస్‌బీఐ




దేశీయ ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) అరుదైన గౌరవం దక్కించుకుంది. 2025 ఏడాదికి సంబంధించి ఎస్‌బీఐ ప్రపంచంలోనే ఉత్తమ కన్స్యూమర్ బ్యాంక్, భారత ఉత్తమ బ్యాంకు అవార్డులను సొంతం చేసుకుంది.గురువారం ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ వార్షిక సమావేశాల సందర్భంగా జరిగిన గ్లోబల్ ఫైనాన్స్ అవార్డు ప్రధానోత్సవంలో న్యూయార్క్‌లోని గ్లోబల్ ఫైనాన్స్ నుంచి ఈ ప్రశంసలను అందుకుంది. ఈ రెండు ప్రతిష్టాత్మక గుర్తింపు ద్వారా ఆవిష్కరణ, ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్, కస్టమర్ సేవలకు కట్టుబడి ఉన్న ప్రపంచ బ్యాంకింగ్ లీడర్‌గా ఎస్‌బీఐ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని బ్యాంకు అధికారిక ప్రకటనలో తెలిపింది. భారత్ లాంటి విభిన్నమైన భౌగోళిక ప్రాంతంలో టెక్నాలజీ లీడర్‌సిప్‌ని కొనసాగిస్తూ, సేవలను విస్తరించే సమయంలో కస్టమర్లకు ప్రపంచ స్థాయి బ్యాంకింగ్ అనుభవాన్ని అందించడంలో ఎస్‌బీఐ సాధించిన విజయానికి ఈ అవార్డులు ప్రతిబింబిస్తాయని బ్యాంకు అభిప్రాయపడింది. దీనిపై స్పందించిన ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి.. ఎస్‌బీఐ రోజువారీ నాణ్యమైన సేవలను, నిబద్ధతను గ్లోబల్ ఫైనాన్స్ గుర్తించడం ఎంతో గౌరవంగా ఉంది. 52 కోట్ల మంది కస్టమర్లకు సేవలందించడానికి, రోజూ 65 వేల మంద్ కొత్త కస్టమర్లను సంపాదించడానికి సాంకేతికత, డిజిటలైజేషన్‌లో భారీ పెట్టుబడులు అవసరం. 'డిజిటల్ ఫస్ట్, కన్స్యూమర్ ఫస్ట్' బ్యాంకుగా, మా ఫ్లాగ్‌షిప్ మొబైల్ అప్లికేషన్ కోటి మంది రోజువారీ యాక్టివ్ యూజర్లతో 10 కోట్లకు పైగా కస్టమర్లకు సేవలందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## వ్యాపార విస్తరణకు కీలకంగా భారత్

భవిష్యత్తులో వ్యాపార విస్తరణ ప్రణాళికలకు సంబంధించి భారత్ కీలకంగా ఉంటుందని అమెరికన్ ఐటీ దిగ్గజం సేల్స్‌ఫోర్స్ సీఈవో మార్క్ బెనియాఫ్ చెప్పారు. దక్షిణాసియా కార్యకలాపాలకు సారథ్యం వహిస్తున్న అరుంధతి భట్టాచార్య (గతంలో ఎస్‌బీఐ చైర్‌పర్సన్) నాయకత్వాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. భారత్‌లో తమ సంస్థను గొప్పగా తీర్చిదిద్దుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నా మని, ఆ దిశగా అరుంధతి అత్యుత్తమంగా సేవలు అందిస్తున్నారని బెనియాఫ్ పేర్కొన్నారు. ఆమె నాయకత్వంలో కంపెనీ కార్యకలాపాలు అనేక రెట్లు విస్తరించాయని కంపెనీ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమం 'డ్రీమ్‌ఫోర్స్ 2025'లో పాల్గొన్న సందర్భంగా వివరించారు. మరోవైపు, గతంలో ఎన్నడూ లేనంత సమర్థవంతంగా పని చేసేందుకు మనుషులకు ఏజెంటిక్ ఎంటర్‌ప్రైజ్ సహాయపడుతుందని బెనియాఫ్ చెప్పారు.

# గురుకులాలపై మంత్రి లక్ష్మణ్ సమీక్ష



**సిద్దిపేట :** జిల్లా గురుకులాల లో ఎలాంటి ఇబ్బంది పడకుండా చర్య తీసుకోవాలని మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు సూచించారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో విద్యా, వసతి, శానిటేషన్, ఆరోగ్యం విషయం లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్లోని స్టేట్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీఓ సదానందం, జిల్లా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, పౌరసరఫరాల శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలలో చదువే విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నతమైన విలువలను విద్యార్థులకు అందించాలనేదే ముఖ్య ఆశయంతో ఉన్నారని అన్నారు. జిల్లాలోని గురుకులాల్లో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు. గురుకులాల్లో మిగిలిన సీట్ల గూర్చి ఆరా తీశారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాల సమస్యలు గూర్చి పూర్తి సమాచారం తమకు అందించాలని అధికారులను ఆదేశించారు. బెస్ట్ అవలెబుల్ స్కూల్ లలో పిల్లలు చదువు సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. స్కూల్ యూనిఫాం, బుక్స్, కాస్పోటిక్స్, ఆరోగ్య హాస్టల్ వసతి లో భోజన వసతి గూర్చి కల్పించాలి. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలలో చేర్చడం జరుగుతుందని వారికి వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా విద్య, వసతి తో మంచి ఉన్నతమైన విలువలతో విద్యార్థులు గురుకులాల్లో విద్యను అందించాలన్నారు. అన్ని గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలలో కామన్ డైట్ మెనూ పాటించాలని, వంట గది గురుకుల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. జిల్లా కలెక్టర్ నుండి ఆయా సంక్షేమ శాఖల అధికారులందరూ గురుకులలు, సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పర్యవేక్షించాలని అన్నారు. వికలాంగులకు సంక్షేమం కోసం ట్రై సైకిల్, పలు పరికరాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చెయ్యాలి. పెండింగ్ బిల్లులు, మరియు గురుకులాల్లో మౌలికవసతుల గూర్చి సంబంధిత బడ్జెట్ అతి త్వరలో సాంక్షన్ చేపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు



**నగరంలో 20 కి.మీ సైకిల్ ర్యాలీ సీపీ గౌష్ ఆలం**

**కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారంనాడు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నగరంలో 20 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సైకిల్ ర్యాలీలో కరీంనగర్ రన్నర్స్ మరియు సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, డాక్టర్లు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ మార్గం వివరాలు:శనివారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోటలోని పొన్నం కాంప్లెక్స్, శివ థియేటర్ సర్కిల్, కెమిస్ట్ భవన్ మీదుగా సాగింది. అనంతరం ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద యూ టర్న్ తీసుకుని, కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, నాఖా చౌరస్తా, బోట్ చౌరస్తా, కమాన్ చౌరస్తా, తిరిగి బస్టాండ్ సర్కిల్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా ప్రయాణించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసిందని సీపీ తెలిపారు. కార్యక్రమ అనంతరం సీపీ ర్యాలీలో పాల్గొన్న సభ్యులకు అమరవీరుల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ర్యాలీలో పాల్గొన్న సభ్యులందరికీ సీపీ చేతుల మీదుగా మెడల్స్ అందించారు. అక్టోబర్ 31 వరకు వారోత్సవాలు:పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసిపిలు వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, మాధవి, కమిషనరేట్ చెందిన ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. వీరితో పాటు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, కరీంనగర్ కమిషనరేట్ రన్నర్స్ మరియు సైక్లిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేష్ పాసుల, డాక్టర్ అజయ్ ఖండాల, డాక్టర్ కిరణ్ లతో పాటు పాఠశాల విద్యార్థులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మూసారాంబాగ్ వంతెన కూల్చివేత పనులు షురూ



**హైదరాబాద్ :** సుమారు 40 ఏళ్లుగా హైదరాబాద్ నగర ప్రజలకు సేవలు అందించిన పాత మూసారాంబాగ్ వంతెన కూల్చివేత పనులు ప్రారంభమయ్యాయి. మూసీ నదికి వచ్చిన భారీ వరదల కారణంగా ఈ వంతెన ప్రమాదకరంగా మారినట్లు జీహెచ్ఎంసీ అధికారులు నిర్ణయించారు. అంబర్‌పేట , దిల్‌సుఖ్‌నగర్‌లను కలిపే ఈ వారధి ఇక కనిపించదనే భావోద్వేగం స్థానికుల్లో వ్యక్తమైంది. పాత వంతెన స్థానంలో నూతన హై లెవల్ వంతెన నిర్మాణం వచ్చే ఏడాది మార్చిలోపు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏళ్ళ తరబడి తమ నిత్య జీవితంలో భాగమైన ఒక నిర్మాణం కళ్లెదుటే కూలిపోవడం స్థానిక ప్రజలకు తీవ్ర భావోద్వేగాన్ని కలిగిస్తుంది. హైదరాబాద్ నగరంలో దాదాపు నాలుగు దశాబ్దాల(40 ఏళ్లు) పాటు రెండు ప్రాంతాల మధ్య వారధిగా ఉన్న పాత మూసారాంబాగ్ వంతెన విషయంలో ఇదే జరిగింది. అది కేవలం వంతెన మాత్రమే కాదు.. అనేక జ్ఞాపకాలకు, అనేక ప్రయాణాలకు సాక్షిగా నిలిచిన చరిత్ర. ఇక ఆ పాత వంతెన కనపించదనే ఆలోచన స్థానికులను కలవరపరిచింది. అంతే కాకుండా.. కొంత మంది బ్రిడ్జి కూల్చివేత పనులను ఆపాలని.. కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాతనే కూల్చివేయాలంటూ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. హైదరాబాద్ మహానగరానికి ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందించిన పాత మూసారాంబాగ్ వంతెనను ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో కూల్చివేసేందుకు అధికారులు నిర్ణయించారు. అంబర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాలను కలుపుతూ మూసీ నదిపై నిర్మించిన ఈ వంతెన కూల్చివేత పనులు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి. గతంలో నగరంలో భారీ వర్షాలు కురిసిన ప్రతిసారీ మూసీ నది ఉప్పొంగి, ఈ పాత వంతెన మునిగిపోయేది. ప్రయాణాలకు తీవ్ర అంతరాయం ఏర్పడేది. ఇటీవల వచ్చిన భారీ వరదల కారణంగా వంతెన కోతకు గురైంది. సుమారు 40 ఏళ్లుగా నగర ప్రజలకు సేవలు అందించిన ఈ వంతెన, నిరంతర వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నట్లు నిపుణులు పరిశీలించిన తర్వాత ప్రభుత్వానికి నివేదించారు. వాహనాల రాకపోకలకు వంతెన సురక్షితం కాదని జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు తేల్చడంతో.. కూల్చివేత అనివార్యమైంది. పాత వంతెన కూల్చివేతతో.. ఆ స్థానంలో నిర్మిస్తున్న కొత్త హై లెవెల్ వంతెన పనులను వేగవంతం చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. వచ్చే ఏడాది మార్చి లేదా జూన్ నాటికి కొత్త వంతెన నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశాలు జారీ చేశారు. కొత్త వంతెన వరదలు వచ్చినప్పటికీ వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉపయోగపడుతుంది. ఈ నిర్మాణ పనులు పూర్తయ్యేంత వరకు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేసి .. అంబర్‌పేట నుంచి దిల్‌సుఖ్‌నగర్ వైపు వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయంగా గోల్నాక వంతెనపై నుంచి ప్రయాణించాలని అధికారులు సూచించారు.

# కృష్ణానగర్‌లో మంత్రి పొన్నం ప్రచారం

**జూబ్లీహిల్స్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా యూసుఫ్ గూడా డివిజన్ కృష్ణ నగర్ బ్లాక్ 3 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు గా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకరయ్య, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి ఇతర ముఖ్య నేతలు డోర్ టూ డోర్ ప్రచారం చేసారు. డోర్ టూ డోర్ ప్రచారం లో భాగంగా ఇంటింటికి వెళ్ళి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని మంత్రి అభ్యర్థించారు. ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న పథకాలు మహిళలు,వృద్ధులు ఓట్లర్లకు వివరించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రచార ర్యాలీ లో భారీగా పాల్గొన్నారు. మహిళలను,వృద్ధులను మంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ ఓటు అడిగారు. మంత్రి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా జూబ్లీహిల్స్ నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని జూబ్లీహిల్స్ లో రోడ్లు, నాళాలు,మంచి నీటి సౌకర్యాలు అంత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే వచ్చాయని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**ఆదర్శభావాలు కలిగిన వ్యక్తి నవీన్ యాదవ్.. అలాంటి వ్యక్తిని ఎన్నుకుంటే జూబ్లీహిల్స్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుంది.**

**ప్రజలకు మంచి పనులు చేసి ఓట్లు అడుగుతున్నాం..**

**జూబ్లీహిల్స్ అసెంబ్లీ 94వ డివిజన్ ఉప ఎన్నికల ప్రచారంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జూబ్లీహిల్స్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు శనివారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధి 94వ డివిజన్ లోని సీతానగర్, వినోభానగర్, ఐక్యమత్యనగర్, ద్వారకానగర్ మరియు మారుతినగర్ లలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదర్శభావాలు కలిగిన వ్యక్తి నవీన్ యాదవ్ అని, అలాంటి వ్యక్తిని ఎన్నుకుంటే జూబ్లీహిల్స్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు మంచి పనులు చేసి ఓట్లు అడుగుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రెండేళ్లలో మేము చేసిన మంచి పనులు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నామని, బీఆర్ఎస్ మాత్రం అసత్య ప్రచారాలు చేస్తూ, సానుభూతితో ఓట్లు అడుగుతోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరోపించారు.

## హరీష్‌పై మంత్రి ఫైర్

**హైదరామాద్ :** రాష్ట్ర కేబినెట్ సమావేశంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన 'దండుపాళ్యం బ్యాచ్' వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ హరీశ్ రావుకు ఆయన సవాల్ విసిరారు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు తాము వస్తామని, చర్చకు మీరు వస్తారా? అని సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేటలో ఈరోజు మీడియాతో మాట్లాడిన అడ్లూరి లక్ష్మణ్.. హరీశ్ రావు వ్యాఖ్యలు చాలా బాధ కలిగించాయన్నారు. "ఒక ఉద్యమ నాయకుడు అయి ఉండి కేబినెట్‌ను అలా సంబోధించడం సిగ్గుచేటు. 2004లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో హరీశ్ రావు మంత్రిగా పనిచేశారు, ఆ విషయం ఆయన మరవొద్దు. మా కేబినెట్ మీటింగ్ ప్రజల అవసరాల కోసమే... అంతే తప్ప, దండుపాళ్యంలా దోచుకోవడానికి కాదు" అని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు ఇలా మాట్లాడటం దారుణమన్నారు. ఒక మాజీ ఎమ్మెల్యేతో, తన భజన మండలితో తనను తిట్టించడం ఎంతవరకు సమంజసమని హరీశ్‌ను ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు కూడా కాకముందే ఇంతగా టార్గెట్ చేయడం సరికాదన్నారు. దళిత ముఖ్య మంత్రి, ఇంటికో ఉద్యోగం లాంటి హామీలను బీఆర్ఎస్ నెరవేర్చిందా? అని నిలదీశారు. పదేళ్లలో ఒక్కరికైనా నియామక పత్రం ఇచ్చారా? అని అడిగారు."ముఖ్యమంత్రిని, మంత్రులను ఏకవచనంతో మాట్లాడటం సరికాదు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూనే మేము సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలే మాకు బుద్ధి చెబుతారు" అని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్‌ను కేంద్రం ఎందుకు అమలు చేయడం లేదో రాష్ట్రంలోని ఇద్దరు కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తనకు ఆస్తులు, ఫామ్ హౌస్‌ల కన్నా దళితుల ఆత్మగౌరవమే ముఖ్యమని, త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్, గ్రామస్థాయి ఎన్నికల్లో ప్రజలు ఎవరికి మద్దతిస్తారో చూద్దామని అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు.

## ఘనంగా నాగుల చవితి

**హైదరాబాద్ :** లుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నాగుల చవితి పండుగ అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగుతోంది.. నాగులచవితిని పురస్కరించుకుని.. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. నాగ దేవతలను పూజిస్తున్నారు. చాలామంది ఉపవాసంతో పలు ఆలయాల్లోని పుట్టల వద్ద నాగుపాములను పూజిస్తున్నారు. పాలతోపాటు.. పలు పదార్థాలను నైవైథ్యంగా సమర్పించి.. మొక్కలు చెల్లించుకుంటున్నారు. అయితే.. దీపావళి అమావాస్య తర్వాత కార్తీక మాసంలో వచ్చే ఈ నాగుల చవితికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ప్రకృతి, జంతువుల పట్ల గౌరవ సూచికంగా.. నాగుపాములను ఆరాధ్య దేవతలుగా కొలుస్తూ ఈ వేడుకను జరుపుకుంటారు.. పుట్టలో పాలు పోసి.. పూజలు చేసి నాగన్నకు మొక్కులు చెల్లించుకుంటారు.. ముఖ్యంగా ఈ పండుగను తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా జరుపుకుంటారు.. అయితే.. నాగుల చవితి రోజున అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది.. శివలింగంపైన పడగవిప్పి రెండు నాగుపాములు నిల్చుని..కనువిందు చేశాయి.. ఈ ఘటన ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లా మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన ఉన్న విశ్వనాథస్వామి దేవస్థానంలో నాగుల చవితి రోజున రెండు నాగుపాములు కనువిందు చేశాయి.. నాగుల చవితి సందర్భంగా శనివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సమయంలో.. గుడి ప్రాంగణంలోని శివలింగంపైకి చేరుకొని రెండు నాగుపాములు పడగవిప్పి దర్శనమిచ్చాయి..ఇది చూసి భక్తులు భక్తి తన్మయత్వంతో మునిగిపోయారు.. నాగుల చవితి నాడు.. సాక్షాత్తూ నాగన్న దర్శనమిచ్చాడంటూ రెండు నాగుపాములను చూసి మురిసిపోయారు.

## తప్పిన ముప్పు

**హైదరాబాద్ :** కర్నూలు బస్సు ప్రమాదం మరువకముందే.. వరుసగా చోటుచేసుకుంటున్న ప్రమాదాలు హడలెత్తిస్తున్నాయి.. తాజాగా.. మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్ ప్రమాదం ఒక్కసారిగా షాక్ కు గురిచేసింది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై పై ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. బస్సులో 15 మంది ప్రయాణికులున్నారు. పలువురు ప్రయాణికులకు గాయాలు కాగా.. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. న్యూగో ఎలక్ట్రిక్ బస్సు మియాపూర్ నుంచి గుంటూరు వెళుతుండగా.. ఈ ఘటన జరిగింది. పెద్ద అంబర్‌పేట్ దగ్గర బోల్తాపడిన న్యూగో ఎలక్ట్రిక్ బస్సు బోల్తపడింది..ఓఆర్ఆర్ పెద్ద అంబర్ పెట్ దిగుతున్న సమయం కో రైలింగ్ కి బస్సు తాకడం వల్ల ప్రమాదం జరిగిందని.. రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. ఎవరికి ప్రాణాపాయం జరగలేదన్నారు. నలుగురికి చిన్న చిన్న గాయాలు అయ్యాయన్నారు.కాగా.. కర్నూలులో జరిగిన వీకావేరి బస్సు ప్రమాదంలో 20 మంది మరణించిన విషయం తెలిసిందే.. ఈ ఘటన అనంతరం కూడా 24 గంటల్లో వరుస ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోంది.. బెంగళూరు నుంచి హైదరాబాద్ వస్తుండగా శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో జీపీ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైంది. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులంతా గాఢలో నిద్రలో ఉన్నారు. ముందున్న వాహనాన్ని తప్పించబోయి లారీని ఢీకొట్టింది.. బెంగళూరు నుంచి వస్తున్న బస్సు జడ్చర్ల దాటాక జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. ఈ క్రమంలోనే.. హైదరాబాద్ లో మరో ప్రమాదం చోటుచేసుకోవడం కలకలం రేపింది.

## ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇంటర్ పరీక్షల తేదీలు ఖరారు చేశారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. ఇంటర్మీడియట్ సిలబస్ లోనూ మార్పులు చేశామన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్, ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయని తెలియజేశారు. ఇంటర్నల్స్ కు 20 మార్కులు, ఎక్సటర్నల్ పరీక్షలుకు 80 మార్కులు అని వివరించారు. 12 ఏళ్ల తర్వాత ఇంటర్ బోర్డులో సైన్స్ సిలబస్ లోమ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సిలబస్ లో మార్పులు చేశామని ప్రకటించారు. హ్యూమానిటీస్ సబ్జెక్టుల్లో యాక్టివిటీ బేస్డ్ సిలబస్, అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్ లతో ఎసిఇ కోర్సు ఇంటర్ బోర్డు తీసుకొచ్చిందన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com